
# జనవాహిని

ప్రచురణ, తెలంగాణ, | సంపుటి -08 | సంచిక -52 | మంగళవారం -21-11-2023 | పేజీలు -4. | వెల రూ.2/-

## ఇండియాకుప్రియాంక చోప్రా గుడ్‌బై?

8లో



2లో

## ఎఫ్ఐఆర్ ఎక్కడైనా. ముందస్తు బెయిల్ మంజూరు చేయవచ్చు

- అసాధారణమైన పరిస్థితులలో మాత్రమే చేయాలి
- మార్గదర్శకాలను ప్రస్తావిస్తూ సుప్రీంకోర్టు కీలక ప్రకటన

## మహ్మద్ సిరాజ్‌ను కలిసిన నిర్మలా సీతారామన్..



హైదరాబాద్, **జనవాహిని**
వన్డే ప్రపంచకప్-2023 ఫైనల్లో ఓటమి అనంతరం టీమిండియా స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్ హైదరాబాద్ చేరుకున్నాడు. ఈ క్రమంలో సోమవారం హైదరాబాద్ విమానాశ్రయంలో సిరాజ్‌ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కలిశారు. ఈ సందర్భంగా టోర్నీలో అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన భారత జట్టును సీతారామన్ అభినందించారు. అదే విధంగా ఆటలో గెలుపు ఓటములు సహజమని సిరాజ్‌ను ఓదార్చారు. కాగా అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఫైనల్ పోరులో టీమిండియా 6 వికెట్ల తేడాతో పరాజయం పాలైంది. దీంతో గత 12 ఏళ్ల నుంచి ఊరిస్తున్న వరల్డ్‌కప్ అందని ద్రాక్షగానే మిగిలిపోయింది.

# ఆత్మహత్యలు, నిరుద్యోగంలో తెలంగాణ నంబర్ 1

- తాగిబోతుల అడ్డాగా మార్చిన ఘనుడు కెసిఆర్
- ప్రజలు కోరుకున్న తెలంగాణ ఇదేనా?
- నర్సాపూర్ సభలో రేవంత్ విమర్శలు



మెదక్,నవంబర్20
**జనవాహిని**
: కెసిఆర్ చెప్పినట్లు రైతు ఆత్మహత్యల, నిరుద్యోగం, మద్యంలో తెలంగాణ నంబర్‌వన్‌గా నిలిచిందని పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. ఇదేనా తెలంగాణ కోరుకున్న నంబర్ వన్ అని ఎద్దేవా చేశారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో సీఎం కేసీఆర్ సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. ఒకేరోజు మూడు నుంచి నాలుగు చోట్ల బహిరంగ సభల్లో పాల్గొని తమ పాలనలో తెలంగాణ ఎన్నో విషయాల్లో నెంబర్ వన్ అయిందని చెబుతున్నారు. తెలంగాణ నెంబర్ వన్ అనే కేసీఆర్ వ్యాఖ్యలకు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఘాటుగా స్పందించారు. సీఎం కేసీఆర్ చెప్పినట్లే తెలంగాణ నెంబర్ 1 అని, అయితే రైతులఆత్మహత్యల్లో నెంబర్ వన్ అని, నిరుద్యోగ సమస్యల్లో రాష్ట్రం నెంబర్ వన్

- మిగతా 2లో పేజీలో

## బీజేపీకి అన్ని వర్గాల నుంచి మద్దతు



- కాంగ్రెస్ ఫేక్ గ్యారంటీలను ప్రజలు నమ్మడం లేదు
- బీజేపీ మేనిఫెస్టోను ప్రజలు ఆదరిస్తున్నారు
- ఆ రెండు పార్టీల నేతలు ప్రజల సంపదను దోచుకున్నారు
- బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్?రెడ్డి

హైదరాబాద్,నవంబర్20:
**జనవాహిని**
రాష్ట్రంలో మన మోదీ గ్యారంటీ - బీజేపీ భరోసా పేరుతో ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజలు ఆదరిస్తున్నా రని ఆ పార్టీ రాష్రఅధ్యక్షుడు కిషన్?రెడ్డి పేర్కొన్నారు. అదే సమయంలో కాంగ్రెస్? పార్టీ ఇచ్చిన ఫేక్ గ్యారంటీలను ప్రజలు నమ్మడం లేదని తెలిపారు. గతంలో కాంగ్రెస్, ప్రస్తుతం బీఆర్?ఎస్ పార్టీల? పాలన అవినీతిమయమైం దన్న ఆయన.. ఆ రెండు పార్టీల నేతలు ప్రజల సంపదను దోచుకున్నారని ఆరోపించారు.

## రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుంది

- కెసిఆర్ కుటుంబ పదవులు అనుభవిస్తుంది
- రాష్ట్రంలో అవినీతి పెరిగిపోయింది
- కాళేశ్వరం ప్రాజెక్టులో కోట్ల రూపాయలు దుర్వినియోగం
- ఏడాదిలోనే మేడిగడ్డ వద్ద బ్రిడ్జి పొంగిపోయింది
- కేంద్ర మంత్రి నితీష్ గడ్కారీ విమర్శలు
- ఎల్లారెడ్డి సకలజనుల విజయ సంకల్ప సభలో పాల్గొన్న గడ్కరి




2లో




## గాజా పరిస్థితి దయనీయంగా ఉంది

- గాజాపై ఇజ్రాయెల్ దాడులను తక్షణమే ఆపాలి
- మానవతావాద ప్రతిపాదన కింద విరమించుకోవాలి
- ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ పిలుపు

గాజా,నవంబర్20 జనవాహిని
అక్టోబర్ 7వ తేదీన హమాస్ ఆకస్మికంగా ఇజ్రాయిల్ పైన దాడి చేసి విచక్షణారహిత్యంగా వందల మందిని చంపింది. ఈ నేపథ్యంలో హమాస్ ను మట్టుబెడతామని ఇజ్రాయిల్ ప్రతిజ్ఞ చేసింది. అన్నట్టుగానే హమాస్ ఉగ్రవాదులే లక్ష్యంగా గాజా పైన విరుచుకు పడుతుంది ఇజ్రాయిల్. యుద్ధం ప్రారంభమై నెల దాటినా నేటికీ యుద్ధ కీలలు ఎగసి పడుతున్నాయి. సోమవారం అంటే నేటికీ గాజాలో 4,506 మంది పిల్లలు అలానే 3,027 మంది మహిళలతో సహా 11,078 మంది మరణించారు. కాగా సుమారు

## ఇందిరమ్మ రాజ్యం అంటేనే దోపిడీ

- మోసం చేయడంలో కాంగ్రెస్ ఎప్పుడూ ముందే
- తెలంగాణ ఇస్తామని చెప్పి మోసం చేసింది కాంగ్రెస్
- చిరుమర్తికి కమ్యూనిస్టులు మద్దతు ఇవ్వాలి
- నకిరేకల్ సభలో సిఎం కెసిఆర్ పిలుపు







నకిరేకల్,నవంబర్20**జనవాహిని**
కాంగ్రెస్ పార్టీ తాము గెలిస్తే తెలంగాణ ఇస్తమని 2004లో టీఆర్ఎస్ పార్టీతోటి పొత్తు పెట్టుకున్నదని, ఆ తర్వాత ఎన్నికల్లో గెలిచి ఇచ్చిన మాట తప్పిందని సీఎం కేసీఆర్ అన్నారు. మోసం చేయడంలో ఆ పార్టీ ముందుంటుందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నకిరేకల్‌లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ ప్రసంగించారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే దోపిడీ రాజ్యం, దొంగల రాజ్యం. ఎవ్వళ్లు ఏం చేసింర్రు. ఎవరి చేతిలో అధికారం ఉంటే ఏం చేస్తరు. ఎవ్వళ్లు ప్రజల కోసం పాటు పడుతారు అనేది ఆలోచించి మీరు ఓటేసినట్టే అయితే మీకు లాభం జరుగుతది. నేను ఎమ్మెల్యేగా

- - మిగతా 2లో పేజీలో

- మిగతా 2లో పేజీలో

## అయోధ్య వేళ మరో దీపావళి

- తెలంగాణలో గెలిస్తే ఉచిత అయోధ్య దర్శన్
- జగిత్యాల, జనగామ సభల్యలో అమిత్ షా ప్రచారం

వివరాలు 2లో



## ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర నష్టం

- పదేళ్లు కావొస్తున్నా చట్టంలో పేర్కొన్న అంశాలపై పురోగతి లేదు
- ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే
- సీఎం జగన్ కీలక వ్యాఖ్యలు
- నేడు కేంద్ర హెూంశాఖ కార్యదర్శి నేతృత్వంలో సమావేశం
- హాజరుకానున్న సీఎం, చీఫ్ సెక్రటరీ,ఉన్నతాధికారులు




అమరావతి,నవంబర్20 **జనవాహిని**
రాష్ట్ర విభజన చట్టంలోని 13వ షెడ్యూల్లో పేర్కొన్న అంశాల పురోగతిపై నేడు కేంద్ర హెూంశాఖ కార్యదర్శి నేతృత్వంలో సమావేశం. ఈ సమావేశానికి ఏపీ నుంచి అధికారులు హాజరుకానున్నారు. ఈ మీటింగ్ లో ప్రస్తావనకు రానున్న అంశాలపై క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్ తో పాటు చీఫ్ సెక్రటరీ సహా పలువురు

- మిగతా 2లో పేజీలో

# ఆత్మహత్యలు, నిరుద్యోగంలో తెలంగాణ నంబర్ వన్

(మొదటి పేజీ తరువాయి)



అని సీఎం కేసీఆర్ పై సెటైర్లు వేశారు. తాగుబోతుల అడ్డాగా దేశంలోనే నెంబర్ 1గా తెలంగాణను మార్చిన ఘనత సీఎం కేసీఆర్ సొంతమన్నారు. మెదక్ జిల్లా నర్సాపూర్ లో నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరి యాత్రలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కొందరు నేతలు పదవుల కోసం అమ్ముడుపోయినా, కార్యకర్తలు మాత్రం పార్టీని గెలిపించడానికి ఇక్కడికి వచ్చారు. పార్టీ ఫిరాయించిన ఒక నమ్మక ద్రోహికి బీఆర్ఎస్ ఇక్కడ టికెట్ ఇచ్చిందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. నర్సాపూర్ ను చార్మినార్ జోన్ లో కలిపే అంశాన్ని కాంగ్రెస్ పరిగణనలోకి తీసుకుంటుంది. నర్సాపూర్ లాంబాడి సోదరుల అడ్డా అని, లాంబాడాల అభివృద్ధికి ఈ ప్రభుత్వం చేసిందేం లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నర్సాపూర్ పరిధిలోని లంబాడా తండాల అభివృద్ధి కోసం రూ.100 కోట్ల ప్రత్యేక నిధులు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ తీసుకుంటుందన్నారు. రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ చేస్తామన్న సీఎం కేసీఆర్ బొందలగడ్డ తెలంగాణగా మార్చారంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రాన్ని నెంబర్ వన్ చేస్తానని చెప్పి.. తాగుబోతుల అడ్డాగా, రైతుల ఆత్మహత్యల్లో, నిరుద్యోగ సమస్యల్లో తెలంగాణను నెంబర్ వన్ చేశారంటూ సీఎం కేసీఆర్ పాలనను విమర్శించారు. అమ్ముడుపోయి కేసీఆర్ పంచన చేరిన వారిని అసెంబ్లీ గేటు తాకనివ్వద్దు అన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఆకలి కేకల రాజ్యం అని కేసీఆర్ అంటుండు.. మన లాంబాడాలను ఎస్టీ జాబితాలో చేర్చిన పార్టీ ఇందిరమ్మదేనన్నారు. తండాల్లో, మారుమూల పల్లెల్లో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. భూమి అంటే ఆత్మగౌరవం అని, 25 లక్షల ఎకరాల అసైన్డ్ భూములను పంచిన రాజ్యం ఇందిరమ్మ రాజ్యం అని పేర్కొన్నారు. దళితులు ఆత్మగౌరవంతో తలెత్తుకునేలా చేశాం. పోడు భూములకు పట్టాలు ఇచ్చిన రాజ్యం ఇందిరమ్మ



రాజ్యం. సాగునీటి ప్రాజెక్టులు కట్టి వ్యవసాయానికి సాగునీరు అందించింది కాంగ్రెస్. స్థానిక సంస్థల్లో ఆడబిడ్డలకు రిజర్వేషన్లు కల్పించాం. ఇందిరమ్మ రాజ్యం లేకపోతే.. సోనియాగాంధీ తెలంగాణ ఇవ్వకపోతే కేసీఆర్ కుటుంబం అడక్కు తినేదంటూ తీవ్ర వ్యాఖ్యలుచేశారు. సిద్దిపేటలో సింగిల్ విండో డైరెక్టర్ గా కేసీఆర్ కు అవకాశం ఇచ్చింది ఇందిరమ్మ రాజ్యం.. కాంగ్రెస్ కాదా అని రేవంత్ ప్రశ్నించారు. గతంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నిన్ను నియమించిన సంజయ్ గాంధీ ఇందిరమ్మ కుమారుడు అనే సంగతి మరిచిపోయావా కేసీఆర్?. తిన్నింటి వాసాలు లెక్కబెట్టే కేసీఆర్ కు ప్రజలు బుద్ధిచెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణలో అరాచకం రాజ్యమేలుతోందని, రాచరిక పాలన సాగుతోందన్నారు. కేసీఆర్ పాపం పండింది, ఆయన పాలనకు కాలం చెల్లింది. కేసీఆర్ ను ఇంటికి పంపించాల్సిన సమయం వచ్చేసింది. తెలంగాణలో అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ ను గెలిపించాలన్నారు. ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలుచేస్తాం, ఈ బాధ్యత తాను తీసుకుంటానన్నారు.

# బీజేపీకి అన్ని వర్గాల నుంచి మద్దతు

అధికారంలోకి రాగానే అవినీతి లేని పరిపాలన అందిస్తామని భరోసా కల్పించారు. రాష్ట్రంలో బీజేపీకి అన్ని వర్గాల ప్రజల నుంచి మద్దతు లభిస్తోందని కేంద్రమంత్రి, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్?రెడ్డి పేర్కొన్నారు. బీసీలు, ఎస్సీల నుంచి తమ పార్టీకి మద్దతు రావడం సంతోషంగా ఉందన్నారు. బీఆర్?ఎస్?కు వ్యతిరేకంగా ప్రజలు స్పందిస్తున్నారన్న ఆయన.. ఆ పార్టీ ప్రచార వాహనాలను ప్రజలు స్వచ్ఛందంగా అడ్డుకుంటున్నారని తెలిపారు. హైదరాబాద్?లో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన ఈ మేరకు మాట్లాడారు. మన మోదీ గ్యారంటీ – బీజేపీ భరోసా పేరుతో ప్రకటించిన ఎన్నికల ప్రణాళికను ప్రజలు ఆదరిస్తున్నారని తెలిపారు. ఇదే సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఫేక్ గ్యారంటీలను ప్రజలు నమ్మడం లేదని విమర్శించారు. గతంలో కాంగ్రెస్, ప్రస్తుతం బీఆర్?ఎస్ పార్టీల? పాలన అవినీతిమయమైందని.. ఆ రెండు పార్టీల నేతలు ప్రజల సంపదను దోచుకున్నారని ఆయన ఆరోపించారు. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చాక గ్రామ పంచాయతీల నుంచి సచివాలయం వరకు అవినీతి లేని పరిపాలన అందిస్తామని స్పష్టం చేశారు. బీజేపీకి అన్ని వర్గాల ప్రజల నుంచి మద్దతు లభిస్తోంది. బీసీలు, ఎస్సీల నుంచి మద్దతు రావడం సంతోషంగా ఉంది.

బీఆర్?ఎస్?కు వ్యతిరేకంగా ప్రజలు స్పందిస్తున్నారు. ఆ పార్టీ ప్రచార వాహనాలను స్వచ్ఛందంగా అడ్డుకుంటున్నారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగే విధంగా మేనిఫెస్టోను రూపొందించాం. బీజేపీ ప్రభుత్వం వచ్చాక గ్రామ పంచాయతీ నుంచి సచివాలయం వరకు అవినీతి లేని పరిపాలన అందిస్తామన్నారు. ముఖ్యమంత్రి అవినీతిపై ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సుప్రీంకోర్టు విశ్రాంత జడ్జితో విచారణ జరిపిస్తామని కిషన్?రెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్ నాయకత్వంలో బీఆర్?ఎస్? నేతలు ప్రజల సంపదను దోచుకున్నారని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక మూలాలను కేసీఆర్ సర్కార్? దెబ్బ తీసిందని.. ఆర్థికంగా రాష్ట్రాన్ని కోలుకోలేని స్థితికి తీసుకువచ్చిందని దుయ్యబట్టారు.

1వ తేదీన జీతాలు ఇవ్వలేని స్థితిలో మన రాష్ట్ర ప్రభుత్వం ఉందన్న ఆయన.. బీఆర్?ఎస్, కాంగ్రెస్ గెలిస్తే తెలంగాణ అభివృద్ధి కుంటుపడుతుందని మండిపడ్డారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంటేనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. కేసీఆర్ అవినీతిపై సుప్రీంకోర్టు విశ్రాంత జడ్జితో విచారణ జరిపిస్తాం. కేసీఆర్ నాయకత్వంలో బీఆర్?ఎస్ నేతలు ప్రజల సంపదను దోచుకున్నారు. రాష్ట్ర ఆర్థిక మూలాలను భారత్? రాష్ట్ర సమితి దెబ్బ తీసింది. ఆర్థికంగా రాష్ట్రాన్ని కోలుకోలేని స్థితికి తీసుకొచ్చింది. బీఆర్?ఎస్?, కాంగ్రెస్ గెలిస్తే తెలంగాణ అభివృద్ధి కుంటుపడుతుంది. రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంటేనే సాధ్యమని అన్నారు. బీజేపీ మేనిఫెస్టో ప్రకటన తర్వాత ఎన్నికల ప్రచారాన్ని ఉద్ధృతం చేశామని కిషన్?రెడ్డి తెలిపారు.

తమ అంచనాలకు మించి అన్ని వర్గాల నుంచి విశేష స్పందన లభిస్తోందని వివరించారు. ప్రజలు బీఆర్?ఎస్?కు వ్యతిరేకంగా ఉన్నారని.. ఒక నిశ్శబ్ద విప్లవం రాబోతుందని పేర్కొన్నారు. కర్ణాటక, హిమాచల్? ప్రదేశ్లో కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు కాలేదన్నారు. రాహుల్?గాంధీకి బీజేపీని విమర్శించే నైతిక హక్కు లేదని మండిపడ్డారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో ప్రధాని ఆరు సభలను ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్న ఆయన.. మోదీ పర్యటన ప్రతిపాదనను సీఎం కార్యాలయానికి పంపించామని స్పష్టం చేశారు.

# అయోధ్య వేళ మరో దీపావళి

జనగామ/జగిత్యాల,నవంబర్20తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే డిసెంబర్ 3న మరోసారి దీపావళి జరుగుతుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. జనవరిలో అయోధ్య రామ మందిరం ప్రారంభం అయ్యే సమయంలో మూడోసారి దీపావళి వస్తుందని అన్నారు. జగిత్యాల జిల్లా మెట్ పల్లిలో తెలంగాణ బీజేపీ నిర్వహించిన బహిరంగ సభకు అమిత్ షా హాజరై మాట్లాడారు. అంతకుముందు జనగామ జిల్లా కేంద్రంలో కూడా అమిత్ షా మాట్లాడారు. స్థానిక ప్రెస్టన్ మైదానంలో జరిగిన సభలో జరిగిన బీజేపీ విజయ సంకల్ప సభలో అమిత్ షా మాట్లాడుతూ.. అసదుద్దీన్ ఓవైసీ, ఇతర నాయకులకు భయపడి కేసీఆర్ సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవాన్ని విస్మరించారని ఆరోపించారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించి చూపిస్తామని చెప్పారు. బైరాన్ పల్లిలో రజాకార్ల చేతిలో అమరులైన వారికి నివాళులు అర్పిస్తున్నామని చెప్పారు. అక్కడ అమరుల కోసం స్మారక స్థూపాన్ని నిర్మిస్తామని చెప్పారు

గత ఎన్నికల్లో సీఎం కేసీఆర్ జనగామకు ఇచ్చిన పాలిటెక్నిక్ కాలేజీ హామీ నెరవేరనేలేదని అన్నారు. అప్పుడు ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఇప్పుడు వచ్చిన బీఆర్ఎస్ అభ్యర్థి భూ కబ్జాలకు పాల్పడే వాళ్లేనని అమిత్ షా విమర్శించారు. బీజేపీని గెలిపిస్తే ఉచితంగా అయోధ్య యాత్ర చూపిస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా హామీ ఇచ్చారు. జనగామలో జరిగిన ఎన్నికల ప్రచారంలో అమిత్ షా పాల్గొని ప్రసంగించారు

. 'అయోధ్య రామ మందిరం జనవరిలో ప్రాణ ప్రతిష్ట చేయబోతున్నారు. బీజేపీని గెలిపిస్తే ఉచితంగా అయోధ్య యాత్ర చేపిస్తాం. తెలంగాణలో బీజేపీ వస్తే అవినీతికి పాల్పడిన అందరినీ జైలుకు పంపుతాం. పార్లమెంట్ నిర్మించిన మోదీ దేశ గర్వాన్ని పెంచిన నాయకుడు. ప్రధాని మోదీ కృషితో చంద్రయాన్ ముద్దాడిన ఘనత మనది. మిషన్ కాకతీయ అంటేనే కమిషన్. 4 శాతం ముస్లిం రిజర్వేషన్ తీసేసి ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు పెంచుతాం. 2024లో మరోసారి మోదీని ప్రధానిని చేద్దాం.' అని ప్రజలకు అమిత్ షా పిలుపునిచ్చారు.

# రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుంది

హైదరాబాద్,నవంబర్20 రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని కెసిఆర్ కుటుంబ పదవులు అనుభవిస్తుందని కేంద్రమంత్రి నితీష్ గడ్కరి ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అవినీతి పెరిగిపోయిందని కేంద్ర మంత్రి నితీష్ గడ్కారీ విమర్శించారు . తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారులను కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేసిందని కేంద్ర రోడ్డు రవాణా రహదారుల శాఖ మంత్రివర్యులు నితీష్ గడ్కారీ అన్నారు. సోమవారం ఎల్లారెడ్డి మండల కేంద్రంలో ఎల్లారెడ్డి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి వడ్డేపల్లి సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎల్లారెడ్డి చర్చి కాంపౌండ్ లో ఏర్పాటు చేసిన సకలజనుల విజయ సంకల్ప సభకు కేంద్ర మంత్రివర్యులు నితీష్ గడ్కరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ. కాలేశ్వరం ప్రాజెక్టులో అనేక కోట్ల రూపాయలు దుర్వినియోగం చేశారని దుయ్యబట్టారు. నిర్మించిన ఏడాదిలోని మేడిగడ్డ వద్ద బ్రిడ్జి పొంగిపోయిందని ప్రజాధనం మట్టిపాలైందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇంతకుముందు తాను కేంద్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉన్నప్పుడు కాళేశ్వరం ప్రాజెక్ట్ అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. కానీ కాలేశ్వరం ను డిజైన్ కేసీఆర్ మాత్రమే డిజన్ చేశారని తప్పుడు డిజైన్ చేయడం వల్ల తప్పిదం వల్ల ప్రాజెక్టు కూలిపోవడం నాకు చాలా బాధాకరంగా ఉందని మండిపడ్డారు. రాష్ట్రంలో చదువుకున్న యువతకు నైపుణ్యమిస్తే ఉమ్మడి నిజామాబాద్ అభివృద్ధి చెందుతుంది కానీ దౌర్భాగ్యం పరిస్థితి వల్ల సీఎం కేసీఆర్ వల్లే ఎంతో మంది నిరుద్యోగులు మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. కేసిఆర్ తన కుటుంబం పై ఉన్న ధ్యాస తెలంగాణ నిరుద్యోగుపై లేదన్నారు.ఎల్లారెడ్డిలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి వడ్డేపల్లి సుభాష్ రెడ్డిని ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించుకొని ఎల్లారెడ్డిని కేంద్ర ప్రభుత్వం నిధులతో అభివృద్ధి చేసుకోవాలన్నారు. మెదక్ ఎల్లారెడ్డి రుద్రూర్ వరకు 900 కోట్లతో రోడ్డు నిర్మాణం మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.

# ఇందిరమ్మ రాజ్యం అంటేనే దోపిడీ

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నప్పుడు నర్రా రాఘవరెడ్డి ఎండిపోయిన వరి కంకులు చూపిస్తుండే. కరెంట్ కోసం రోజు కొట్లాడుతుండే. విజయవాడ రోడ్డు అప్పుడప్పుడు బంద్ చేపిస్తుండే. అప్పుడప్పుడు అసెంబ్లీలో కంకులు తెచ్చి చూపిస్తుండే. అటువంటి మహానాయకుడు ఈ గడ్డ మీద పుట్టారు.

కమ్యూనిస్టు సోదరులకు మనవి చేస్తున్నా. ఇక్కడ మీరు పోటీలో లేరు. మీ ఓట్లు ఎవరికో వేసి మోరిలో పడేయకండి. ఒక ప్రగతికాముకమైన బీఆర్ఎస్ పార్టీకి దయచేసి వేయండి. లింగయ్యకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నా అని కేసీఆర్ కోరారు.ఎన్నికలు వచ్చినప్పుడు ప్రజలు ఆగమాగం కావద్దని, ఎవరో చెప్పిన మాటలు పట్టుకుని ఓట్లు వేయవద్దని, ఆచితూచి, బాగా ఆలోచించి ఓట్లు వేయాలని సీఎం కేసీఆర్ సూచించారు. ఈ జిల్లా మహనీయులు పుట్టిన జిల్లా అని కొనియాడారు. 'ఈ జిల్లా వట్టికోట ఆళ్వారు స్వామి పుట్టిన జిల్లా. ఇది నర్రా రాఘవరెడ్డి ఉద్యమాలు చేసిన గడ్డ. బాగా చైతన్యం ఉండే ప్రాంతమని నా విశ్వాసం. ఎన్నికలు వస్తుంటయ్.. పోతుంటయ్. ఎన్నికలు రాగానే గడబిడ గావద్దు. ఎవరో చెప్పింది నమ్మి ఓటేయొద్దు. బాగా ఆలోచించి ఓటే యాలె. అందుకు కావాల్సిన ప్రజాస్వామ్య పరిణతి మనలో రావాలె. మీరు ఆషామాషీగా ఓటేస్తే గెలువాల్సిన వాళ్లు కాకుండా ఇతరులు గెలుస్తరు. అప్పుడు వాళ్ల పాలన బాగున్నా లేకున్నా ఐదేండ్లు భరించాలె. కాబట్టి ఓటేసేటప్పుడు అభ్యర్థుల గుణగణాలను చూడాలె. ఆ అభ్యర్థుల వెనుక ఉన్న పార్టీల చరిత్రను పరిశీలించాలె. ఏ పార్టీ చరిత్ర ఏంది..? తెలుసుకుని ఓటేయాలని సీఎం చెప్పారు. 'బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ కోసం పుట్టింది. తెలంగాణ ప్రజల హక్కుల కోసం, తెలంగాణ ప్రజల బాగుకోసం పుట్టింది. 15 ఏండ్లు ఉద్యమం చేసి తెలంగాణను సాధించింది. కాంగ్రెస్ పార్టీ ఉన్న తెలంగాణను ఊడగొట్టింది. పొత్తు పెట్టుకుంటే తెలంగాణ ఇస్తమని 2004ల టీఆర్ఎస్‌తోటి పొత్తుపెట్టుకుంది. ఎన్నికల్లో గెలిచినంక మాట తప్పింది. కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో అని గట్టిగ కొట్లాడినంక ఆఖరికి దిగొచ్చి తెలంగాణ ఇచ్చింది. ఇది కాంగ్రెస్ పార్టీ చరిత్ర. కానీ బీఆర్ఎస్ పార్టీ పదేండ్ల పాలనలో ప్రజల సంక్షేమానికే ప్రాధాన్యం ఇచ్చినం. పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు చేపట్టినం. ఇవన్నీ మీకు తెలిసినవే' అని సీఎం అన్నారు. 'రైతుల సంక్షేమం కోసం కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక నిర్ణయాలు తీసుకున్నది. మీ దగ్గర మూసీ ప్రాజెక్టు ఉంది.

గతంలో నీటి తీరువాను వసూలు చేసేటోళ్లు. మేం దాన్ని రద్దు చేసినం. 24 గంటల కరెంటు ఉచితంగా ఇస్తున్నం. రైతుబంధు ఇస్తున్నం. అదృష్టం బాగాలేక రైతు చనిపోతే రైతుబీమా ఇస్తున్నం.

7,500 కొనుగోలు కేంద్రాలు పెట్టి మీరు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొంటున్నది. ఇవన్నీ మీ కళ్లముందు జరుగుతున్నయే. కానీ కాంగ్రెస్ పార్టీ 50 ఏండ్ల పాలనలో కనీసం మంచి నీళ్లు కూడా ఇయ్యలే' అని సీఎం విమర్శించారు.

# ఎఫ్ఐఆర్ ఎక్కడైనా.. ముందస్తు బెయిల్ మంజూరు చేయవచ్చు

న్యూఢిల్లీ,నవంబర్20 న్యాయ ప్రయోజనాల కోసం వేరే రాష్ట్రంలో కేసు దాఖలు చేసినప్పటికీ, హైకోర్టులు, సెషన్స్ కోర్టులు ముందస్తు అరెస్టు బెయిల్ మంజూరు చేయగలవని, అది అసాధారణమైన పరిస్థితులలో మాత్రమే చేయవలసి ఉంటుందని సుప్రీంకోర్టు పేర్కొంది. ఒక రాష్ట్రంలో నేరం జరిగితే మరో రాష్ట్రంలో ఎఫ్ఐఆర్ నమోదైన కేసుల్లో ముందస్తు బెయిల్‌కు సంబంధించిన మార్గదర్శకాలను ప్రస్తావిస్తూ సుప్రీంకోర్టు ఈ ప్రకటన చేసింది. "ప్రాదేశిక అధికార పరిధి వెలుపల నమోదైన ఎఫ్ఐఆర్‌కు సంబంధించి న్యాయ ప్రయోజనాల కోసం ఒక పౌరుని జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛను పరిరక్షించే రాజ్యాంగపరమైన ఆవశ్యకతను పరిగణనలోకి తీసుకుని, హైకోర్టు లేదా సెషన్స్ కోర్టు తాత్కాలిక రక్షణ రూపంలో పరిమిత ముందస్తు బెయిల్ మంజూరు చేయాలి." అని జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. అటువంటి సందర్భాలకు మార్గదర్శకాలను నిర్దేశిస్తూ, దరఖాస్తుదారులు ప్రాదేశిక అధికార పరిధిని కలిగి ఉన్న హైకోర్టును ఆశ్రయించలేనట్లయితే వారు సంతృప్తికరమైన సమర్థనను అందించాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ప్రాణానికి తక్షణ ముప్పు, వ్యక్తిగత స్వేచ్ఛ, శారీరక హాని, జీవిత స్వేచ్ఛను ఉల్లంఘించడం గురించి భయపడటం వంటివి మధ్యంతర రక్షణ కోసం దరఖాస్తుదారులు ఉదహరించగల కారణాలలో ఒకటి అని బెంచ్ పేర్కొంది. అటువంటి రక్షణ కోసం మొదటి తేదీన దర్యాప్తు అధికారి, దర్యాప్తు సంస్థకు తెలియజేయాలని కూడా పేర్కొంది. అటువంటి అధికారాలను దుర్వినియోగం చేయకూడదని అత్యున్నత న్యాయస్థానం హెచ్చరించింది. స్పష్టమైన కారణాలు లేకుండా బెయిల్ పిటిషన్లు దాఖలు చేయడానికి నిందితులు వేరే రాష్ట్రానికి వెళ్లలేరని స్పష్టం చేసింది. "ఫోరమ్ షాపింగ్ ఆర్డర్ ఆఫ్ ది డే కావచ్చు, ప్రాదేశిక అధికార పరిధి భావనను వాడుకలో లేకుండా చేయవచ్చు. అందువల్ల, నిందితులకు ముందస్తు బెయిల్ దాఖలు చేసిన ప్రదేశానికి మధ్య ఉన్న ప్రాదేశిక సంబంధాన్ని హైకోర్టు పరిగణనలోకి తీసుకోవడం (ఇది) అవసరం." అని జస్టిస్ నాగరత్న అన్నారు.

# రాష్ట్ర విభజన వల్ల ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర నష్టం

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. రాష్ట్ర విభజన వల్ల విభజిత ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర నష్టం జరిగింది.. విభజన జరిగి పదేళ్లు కావొస్తున్నా చట్టంలో పేర్కొన్న అంశాలు అలానే ఉన్నాయన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే.. అప్పుల్లో 58 శాతం ఏపీకి, 42 శాతం తెలంగాణకు కేటాయించారు అని ఆయన పేర్కొన్నారు. కానీ, రెవెన్యూ పరంగా 58 శాతం తెలంగాణకు, 42 శాతం ఏపీకి వచ్చిందన్నారు. పరిస్థితి ఇలా ఉంటే రాష్ట్రం ఆదాయాలు ఏ రకంగా పెరుగుతాయి అని జగన్ ప్రశ్నించారు. ప్రత్యేక హోదా హామీని నెరవేర్చలేదు, పోలవరంకు నిధుల రాకలో సమస్యలున్నాయి.. తెలంగాణ ప్రభుత్వం నుంచి రావాల్సిన విద్యుత్ బకాయిలు కూడా రాలేదు.. మరి విభజన కష్టాల నుంచి రాష్ట్రం ఏవిధంగా బయటకు రాగలుగుతుంది అని ఏపీ సీఎం జగన్ ప్రశ్నించారు. పోలవరం, ప్రత్యేక హోదా అంశాలపై కూడా సమావేశంలో దృష్టి పెట్టాలి అని సీఎం జగన్ సూచించారు. విభజన వల్ల రాష్ట్రానికి నష్టం జరుగుతుందనే కదా విభజన చట్టంలో హామీలు ఇచ్చారు.. హైదరాబాద్ రూపేణా పారిశ్రామిక, రోడ్డు రవాణా, విద్యా సంస్థల పరంగా ఇలా అన్ని రకాల మౌలిక సదుపాయాలను కోల్పోయాం.. దీని వల్ల రాష్ట్రానికి రెవెన్యూ రూపంలో చాలా నష్టం జరిగింది.. దీన్ని సర్దుబాటు చేస్తూ విభజన చట్టంలో ఆయా రంగాలకు సంబంధించి మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు హామీలు ఇచ్చింది అని సీఎం గుర్తు చేశారు.

# గాజా పరిస్థితి దయనీయంగా ఉంది

(మొదటి పేజీ (తరువాయి)

**1,500 మంది చిన్నారులతో** సహా దాదాపు 2,700 మంది తప్పిపోయారు. వారాంత శిథిలాల కింద చిక్కుకుపోయి చనిపోయినట్లు అనుమానిస్తున్నారు. అలానే 27,490 మంది పాలస్తీనియన్లు గాయపడినట్లు నివేదికలు సూచిస్తున్నాయి.

ఈ నేపథ్యంలో రోజు రోజుకి మరణాల సంఖ్య పెరుగుతుండడంతో ఐక్యరాజ్యసమితి ఆందోళన చెందుతుంది. ఈ తరుణంలో మరణాల సంఖ్య పెరుగుతుండడంతో ఆందోళన చెందుతున్న ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ మరోసారి గాజాలో ఇజ్రాయిల్ జరుపుతున్న దాడుల విరమణ కోసం తన పిలుపునిచ్చారు. ఇప్పటికే చిన్నపిల్లలు, మహిళలతో సహా 11 వేల మందికి పైగా ప్రాణాలను కోల్పోయారని.. గాజాలో మానవతావాద ప్రతిపాదన కింద ఈ యుద్ధం ఇంతటితో విరమించుకోవాలని.. ప్రాణనష్టం పెరగడం, పాఠశాలలు , ఆశ్రయాలు అన్నీ నాశనమై గాజా పరిస్థితి దయనీయంగా ఉందని.. ఈ నేపథ్యంలో తక్షణ మానవతావాద ప్రతిపాదన కింద కాల్పుల విరమణ కోసం నేను నా పిలుపును పునరుద్ఘాటిస్తున్నాను అని ఆయన పేర్కొన్నారు.

# రూ.1,760 కోట్లు.. ఐదు రాష్ట్రాల్లో పట్టుబడిన మొత్తం



న్యూఢిల్లీ: ఎన్నికలు జరుగుతున్న ఐదు రాష్ట్రాల్లో ఇప్పటివరకూ ఓటర్లను ప్రలోభపెట్టేందుకు ఉద్దేశించిన రూ. 1,760 కోట్ల విలువైన నగదు, మద్యం, డ్రగ్స్, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు ఎన్నికల సంఘం సోమవారం వెల్లడించింది.అక్టోబరు 9న ఎన్నికలు ప్రకటించినప్పటి నుంచి ఇప్పటివరకూ ఐదు రాష్ట్రాల్లో నగదు, మద్యం, డ్రగ్స్, ఇతర వస్తువుల రూపంలో ఈ మొత్తం పట్టుపడినట్లు ఎలక్షన్ కమిషన్ ప్రకటించింది. ఈ రాష్ట్రాల్లో 2018 ఎన్నికల్లో పట్టుబడిన మొత్తం కంటే ఈసారి పట్టుబడినది దాదాపు ఏడు రెట్లని పేర్కొంది. గత ఎన్నికల్లో ఈ రాష్ట్రాల్లో రూ. 239.15 కోట్ల విలువైన నగదు, మద్యం, ఇతర వస్తువులను ఈసీ జప్తు చేసింది.

అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న ఐదు రాష్ట్రాల్లో ఇప్పటికే మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మిజోరంలలో ఎలక్షన్లు ముగియగా రాజస్థాన్‌లో నవంబర్ 25, తెలంగాణలో నవంబర్ 30 తేదీన పోలింగ్ జరగనుంది.ఐదు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించినప్పుడే చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్.. ప్రలోభ రహితంగా ఎన్నికలు జరిగేందుకు సహకరించాలని అభ్యర్థులకు, పార్టీలకు స్పష్టం చేసినట్లు ఈసీ పేర్కొంది. ఈసారి ఎన్నికల్లో ధన ప్రవాహం, ప్రలోభాలకు అడ్డుకట్ట వేయడానికి ఎలక్షన్ కమిషన్ ఎన్నికల వ్యయ పర్యవేక్షణ వ్యవస్థ (%జూమీ%) ద్వారా పర్యవేక్షణ ప్రక్రియలో సాంకేతికతను కూడా పొందుపరిచినట్లు తెలిపింది.ఈసీ ప్రకటన ప్రకారం.. ఆసక్తికరంగా మిజోరాంలో నగదు, విలువైన వస్తువులేవీ పట్టుబడలేదు కానీ రూ. 29.82 కోట్ల విలువైన డ్రగ్స్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఎన్నికల్లో మొత్తం 228 మంది అధికారులను వ్యయ పరిశీలకులుగా ఎన్నికల సంఘం నియమించింది. ఐదు రాష్ట్రాల్లో కలిపి మొత్తం 194 అసెంబ్లీ నియోజకవర్గాలను అత్యధిక వ్యయం జరిగే స్థానాలుగా గుర్తించిన ఈసీ.. వీటిపై నిశిత పర్యవేక్షణ పెట్టింది.

# శిల్పా మహిళా సహకార బ్యాంక్ ఆధ్వర్యంలో ఘనంగా 70వ అఖిల భారత సహకార వారోత్సవాలు..!



నంద్యాల ప్రతినిధి. నవంబర్ 20. జనవాహిని న్యూస్.నంద్యాల పట్టణంలోని టెక్కె వ్యవసాయ మార్కెట్ యార్డు నందు సోమవారం శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ చైర్పర్సన్ నాగిని రవిసింగారెడ్డి,ఆధ్వర్యంలో ఘనంగా అఖిల భారత సహకార వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహకార జిల్లా అధికారులు వెంకటసుబ్బయ్య, వెంకటకృష్ణయ్యలు హాజరయ్యారు. ప్రధానంగా భారత దేశాన్ని 5ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా సాధించేందుకు సహకారం సంఘాల పాత్ర అనే నినాదంతో ముందుకు వెళ్లడం జరుగుతుందని కో ఆపరేటివ్ అధికారులు పేర్కొన్నారు. అనంతరం శిల్పా ముహిళా సహకార్ బ్యాంక్ ద్వారా మహిళలకు రుణాలను చైర్పర్సన్ నాగినిరవిసింగారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా శిల్పా ముహిళా సహకార్ బ్యాంక్ చైర్పర్సన్ మాట్లాడుతూ 2010వ సంవత్సరం నంద్యాల పట్టణంలో మాజీ మంత్రి శిల్పామోహన్ రెడ్డి ఆధ్వర్యంలో శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ స్థాపించబడి నిరంతరంగా నేటికి 13 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. ప్రధానంగా వేదింటి మహిళల ఆర్థిక మహిళా సహకార్ బ్యాంక్ నందు 13వేల మంది మహిళలు ఖాతాదారులుగా ఉన్నారని, వీరికి ఇప్పటికి 22 కోట్ల రుణాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. మహిళలు ఆర్థికంగా భలోపేతం కావాలని, అలాగే చదుపు కోవాలని అపుడే సమాజం,దేశం పురోభివృద్ధి సాధిస్తుందని తన మాజీ మంత్రి శిల్పామోహన్రెడ్డి చెప్పిన విధంగా నేటికి వారి ఆశయాలకు అనుగుణంగా, సూర్తిగా తీసుకొని మహిళలకు రుణాలను అందజేస్తున్నామన్నారు. అలాగే రుణాలను అందించడమే కాకుండా ఉచితంగా స్కిల్ డెవలప్మెంట్ శిక్షణా కార్యక్రమాన్ని చేపట్టి ఎందరో



మహిళలకు వివిధ రంగాల్లో శిక్షణ అందించి వారికళ్లపై వారు నిలబడి, వారి పిల్లలను, కుటుంబానికి చేదోడుగా నిలబెట్టడం గర్వంగా ఉందన్నారు. రాజకీయ కుటుంబం నుండి వచ్చిన తాము ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని, అయినా వాటిని లెక్కచేయక పేదల కోసం కష్టనష్టాలకు ఓర్చి శిల్పామహిళా సహకార బ్యాంక్ను కొన సాగిస్తున్నామన్నారు. కో ఆపరేటివ్ అధికారులు మాట్లాడుతూ నవంబర్ నెల 14వ తేది నుండి 20వ తేది వరకు వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నాటి మాజీ ప్రధాని నెహ్రూ పంచవర్ష ప్రణాళికలో భాగంగా కో ఆపరేటివ్ సొసైటీల అభివృద్ధికి కృషిచేశారన్నారు. వారి కృషికి గుర్తింపుగా ఈనెల 14వ తేది నుండి వారోత్సవాలను చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘాల అభివృద్ధి, విజయగాథలు, భవిషత్తు ప్రణాళికలు తదితర అంశాలపై చర్చించడం ఉంటుందన్నారు. శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ అందరి ఆశిస్సులతో అనేక సంవత్సరాలు ముందుకు సాగాలని ఆ సంఘం చైర్పర్సన్ నాగిని రవిసింగారెడ్డి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో శిల్ప మహిళా సంఘం డైరెక్టర్ పూర్ణిమ,శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ మేనేజర్ హరిలీల,సిబ్బంది,మహిళలు పాల్గొన్నారు.

## భక్తులతో కిక్కిరిసిన ఓంకార క్షేత్రం..



బండి ఆత్మకూర్. నవంబర్ 20. జనవాహిని న్యూస్.

శ్రీ గంగ ఉమా సమేత ఓంకార సిద్దేశ్వర స్వామి దేవస్థానం నందుకార్తీక మాసం మొదటి సోమవారమును పురస్కరించుకొని విశేషంగా స్వామివారికి,అమ్మవారికి తెల్లవారుజామున మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం, సుగంధ ద్రవ్య అభిషేకం కార్యక్రమాలు జరిగాయి. కార్తీక మాసం మొదటి సోమవారము కావడంతో శివయ్య దర్శనార్థం వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు

. అంతేకాకుండా దేవస్థానం యందు శ్రీ వాసవి మాత కోలాట బృందం జమ్మలమడుగు వారిచే కోలాట నాట్యం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో ఏ.నాగప్రసాద్, చైర్మన్ ఏ.విశ్వనాథ్ రెడ్డి మరియు ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

## నంద్యాల ఆర్టీసీ బస్టాండ్ నందు, "తూనికలు.. కొలతలు శాఖ అధికారుల ఆకస్మిక తనిఖీలు"...



నంద్యాల ప్రతినిధి. నవంబర్ 20. జనవాహిని న్యూస్.స్థానిక నంద్యాల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ నందు పలు దుకాణదారులు అధిక ధరలకు విక్రయిస్తున్నారని సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించి, పలు దుకాణాలపై కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

ఈ తనిఖీల్లో భాగంగా తూనికలు కొలతలు శాఖ అధికారులు యం.జిలాని భాష,అనిత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్లా కార్డులతో యువకుల నిరసన



జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి నవంబర్ 20 బషీరాబాద్ మండలంలో స్థానిక యువకులు విన్నుత్న తరహాలో ప్రచారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే నారాయణరావు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి గారిని గెలిపించాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. వివేకానంద కూడలి నుండి మాజీ ఎమ్మెల్యే నారాయణరావు ఇంటి చుట్టుముట్టు నినాదాలు చేస్తూ మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు గారు రావాలి పైలట్ రోహిత్ రెడ్డిగారిని గెలిపించాలి అనే నినాదాలతో హోరెత్తించారు అనంతరం యువకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే నారాయణరావు ఇద్దరు బషీరాబాద్ ప్రాంతానికి తాండూర్ నియోజకవర్గానికి రెండు కళ్ళ లాంటి వాళ్లు మాకు ఏ కళ్ళు కావాలో అని అడిగితే రెండు కళ్ళు కూడా మాకు ముఖ్యమే.మీరిద్దరూ విడిపోయి యువకులు ఎటు కాకుండా పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

అంతేకాకుండా రోజురోజుకు కొంతమంది మంచి స్నేహితులు యువకులు ఘర్షణలు పడే అవకాశం ఉంది.స్నేహితులుగా ఉండాల్సిన యువకులంతా మద్యం తాగి తాగుబోతుగా మారుతున్నారు. ఇకనైనా మా విన్నపాన్ని విన్నవించుకొని తాండూరు మాజీ ఎమ్మెల్యే ఎం నారాయణ రావు గారు మీరు రోహిత్ రెడ్డి మంచి సంబంధంతో కొనసాగాలి ప్రస్తుత ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి గారిని మనం తాండూర్ నియోజకవర్గం బషీరాబాద్ మండలం నుంచి భారీ మెజార్టీతో గెలిపించుకొని క్యాబినెట్ లో చోటు కల్పించే విధంగా మెజార్టీ కోసం కృషి చేద్దామని యువకులు కోరారు.

## పోస్టాఫీసుల్లో బ్లూడార్ట్ డిజిటల్ లాకర్ సేవలు!

న్యూఢిల్లీ: భారతీయ తపాలా శాఖతో బ్లూడార్ట్ ఒప్పందం చేసుకుంది. ఇందులో భాగంగా ఎంపిక చేసిన తపాలా కార్యాలయాల్లో బ్లూడార్ట్ డిజిటల్ లాకర్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది.దీనివల్ల పార్సిల్ పొందాల్సిన వ్యక్తి రోజులో 24 గంటల్లో ఎప్పుడైనా డిజిటల్ లాకర్ వద్దకు వెళ్లి తీసుకోవడానికి అవకాశం ఉంటుందని బ్లూడార్ట్ ప్రకటించింది. ఎలాంటి సంతకాలతో పనిలేదని పేర్కొంది.పోస్టాఫీస్తో వ్యూహాత్మక ఒప్పందంలో భాగంగా ఎంపిక చేసిన పోస్టాఫీసుల్లో ఆటోమేటెడ్ డిజిటల్ పార్సిల్ లాకర్స్ను ఏర్పాటు చేసినట్టు తెలిపింది. లాకర్లలో పార్సిల్స్ సురక్షితంగా ఉంటాయని, తమకు కేటాయించిన కోడ్ను నమోదు చేయడం ద్వారా సులభంగా ప్యాకేజ్ను పొందొచ్చని వివరించింది.కేవలం గుర్తింపు ఉన్న వ్యక్తే వీటిని పొందగలరని తెలిపింది. కస్టమర్లు తమ వీలు ప్రకారం ప్యాకేజ్లను పొందే అవకాశం కల్పించడమే ఇందులోని ఉద్దేశంగా బ్లూడార్ట్ ఎండీ బాల్ఫోర్ మాన్యుయేల్ ప్రకటించారు.

## బి ఆర్ ఎస్ , మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీలో చేరినారు



(నవంబర్ 20జనవాహిని న్యూస్) బంట్వారం మండల కేంద్రంలోని , చెందిన బి ఆర్ ఎస్ పార్టీ మైనర్ సెల్ మండల అధ్యక్షుడు, రషీద్, బి ఆర్ ఎస్ కండువా వదిలేసి, కాంగ్రెస్ పార్టీలో చేరినారు, ,బంట్వారం మండల పరిధిలోని హకీంపేట్ రషీద్, చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన 20 మంది నాయకులు ఆదివారం రోజు, కాంగ్రెస్ పార్టీలో చేరారు, ఫెరోజ్, చేయుష్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకుని కాంగ్రెస్ పార్టీలో చేరారు.. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు, మైనారిటీ సెల్ బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, రసిద్మియా హిమాయత్, దావుద్,తాజు, రసిద్మీయతోపాటు 20 మంది నాయకులు ఉన్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బి ఆర్ ఎస్ ను నమ్మొద్దు అని, , బి ఆర్ ఎస్ ఎస్ను నమ్ముకుంటే అమ్ముకున్నట్లేనని, నేను మైనార్టీ సెల్ మండల అధ్యక్షునిగా, ఐదు సంవత్సరాలు పనిచేసిన, ఎమ్మెల్యే ఆనంద్ నన్ను లెక్క చేయలేదు, డబ్బు ఎవలు ఇస్తే వాళ్లకు, పదవి ఇచ్చాడు ఆయన, తమతో తిరుగుతున్న నాయకులు గుట్ట, త్వరగా పార్టీ మారండి లేదంటే, మీకు కూడా, బెదిదింపు, ఫోన్లు వస్తాయి,, మెతుకు ఆనంద్ కేవలం డబ్బు కోసమే పని చేస్తారు కానీ, ప్రజల కోసం ఏ ఒక్కరోజు పని చేయలేడు, తన సొంత మండలానికి ప్రచారం పోతే తనపై దాడి చేసే, వీడియోలు మనం ఎన్నో చూశాం, అతనితో పని చేసే నాయకులకు, నేను ఒకటే చెబుతున్న, మిత్రులారా, మిమ్మల్ని వాడుకొని వదిలేస్తారు ఆయన, మన మండల కేంద్రంలోని, ఒక్క వర్గం కాకుండా, రెండు వర్గాలు నడుస్తున్నాయి పార్టీలో, అది పాటికే అవమానం, ఇంతైనా సిగ్గు ఉందా ఎమ్మెల్యే ఆనంద్ కు, ఒకటే పార్టీలో రెండు వర్గాలు ఏంది అని, ఒక్కసారైనా అడగలేని, ఎమ్మెల్యే ఆనంద్, తనకు ఎవరు డబ్బు ఇస్తే, వాళ్లకే సపోర్ట్ చేద్దామని, అంటారు , వికారాబాద్ జిల్లాలో, ఎట్టి పసిత అతని, ఓడి వేస్తామని, ఆయన అన్నారు,

మండల కేంద్రం ఒక ప్రచారం కోస్తే, నిన్ను తరిమి కొడతామని, నేను ఖండిస్తున్నాను, మండల కేంద్రం నుంచి, ఒక్క ఓటు నీకు రాదు, గుర్తుపెట్టుకో ఎమ్మెల్యే ఆనంద్, ఐదు సంవత్సరాల నుండి, నీవు మండలానికి ఏం పీకావు అని, నేను మైనార్టీ సెల్ మండల అధ్యక్షునిగా, గతంలో నీ క్యాంప్ ఆఫీస్ కొచ్చి, నేను మా మండల కేంద్రంలో,

ప్రభుత్వ జూనియర్ కాలేజీ మంజూరు చేయి సార్ అంటే, గవన్ని ఎందుకు వయా, ఖాళీ,పీలి కామస్,బైతో యార్ ,, మండల, కాళీ పీలి, కాలేజ్, కైకులే,, అని అన్నావు, మా మైనార్టీ సోదరులు అందరూ , ఒక్క కారుకర్త సైనికుడిలా పనిచేసి కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తు కు ఓటు వేసి భారీ మెజారిటీతో ఎమ్మెల్యే గా మాజీ మంత్రి ప్రసాద్ కుమార్ ను గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

## డిసెంబర్ 9న జాతీయ లోక్ అదాలత్

### జిల్లా న్యాయమూర్తి సుదర్శన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 20( జన వాహిని న్యూస్):9.12.2023 నాడు నిర్వహించే నేషనల్ లోకాదాలత్ నందు వివిధ కోర్టులలో పెండింగ్ లో వున్నా సివిల్ కేసులు మరియు మోటార్ ఆక్సిడెంట్ నష్ట పరిహారం కేసులు రాజీ మార్గం ద్వారా పరిష్కారం కొరకు కృషి చేయాలి అని కే. సుదర్శన్, ప్రిన్సిపాల్ జిల్లా జడ్జి మరియు చైర్మన్, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, వికారాబాద్ ఈరోజు బార్ అసోసియేషన్ హాల్ నందు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, వికారాబాద్ న్యాయవాదులతో ఏర్పాటు చేసిన సమావేశం నందు న్యాయ వాదులకు విజ్ఞప్తి చేశారు. ప్రమాద భీమా కేసులు రాజీ మార్గం ద్వారా పరిష్కారం కొరకు ఇన్సూరెన్స్ కంపెనీ పానేల్ న్యాయవాదులు కృషి చేయాలి అని కోరారు మరియు దీర్ఘకాలంగా కోర్ట్ లలో పెండింగ్ వున్నా సివిల్ కేసులలో కూడా రాజీ మార్గంలో కేసులు సెటిల్ అయేవిధంగా చూడాలని తెలిపారు. సివిల్ కేసులు లోక్ అదాలత్ లో రాజీ అవుతే కట్టిన కోర్ట్ ఫీజు తిరిగి ఇవ్వటం జరుగుతుంది అని కావున రాబోయే నేషనల్ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా చూడాలి అనిన్యాయవాదులకు విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో డి. బి. శీతల్ సీనియర్ సివిల్ జడ్జి మరియు కార్యదర్శి,

జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, వికారాబాద్, కే. శ్రీకాంత్, జూనియర్ సివిల్ జడ్జి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జనార్దన్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు, మరియు ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఎల్.కె.ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్లో ' 'టైక్వాండో జిల్లా స్థాయి బెల్ట్ గ్రేడింగ్" పోటీలు..!



నంద్యాల ప్రతినిధి. జనవాహిని న్యూస్.

టైక్వాండో కర్నూలు జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి బెల్ట్ గ్రేడింగ్ పోటీలను జి.సుందర్రాజు గారి ఆధ్వర్యంలో ఎల్ కె ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగింది, టైక్వాండో కర్నూలు జిల్లా అధ్యక్షుడు రాజు గారి పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్ అధినేత జి.కళ్యాణ్ కుమార్ రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏకాగ్రత, ధైర్యం పెరగడంతో పాటు చక్కని ఆరోగ్యం కూడా సొంతం అవుతుందని, టైక్వాండో ద్వారా మానసిక విలాసం కలుగుతుందని తెలిపారు. ఈ పోటీలలో వంద మంది క్రీడాకారులు పాల్గొన్నారు, వీరిలో ఎల్లో 48 ఎల్లో వన్ ఫోటోలు గ్రీన్ 10 బ్లూ 10 వారికి ప్రతి ఆధారంగా బెల్టులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా సెక్రెటరీ ఎస్.మహబూబ్ బాషా మాస్టర్ రాజకుమారి ఫ్రీ మాస్టర్ వాణి విశ్వనాథ్ రెడ్డి మాస్టర్ హుస్సేన్ మాస్టర్ సుజన్ మాస్టర్ ఉదయలు పాల్గొన్నారు.

## క్యాద్గిరా లో బిఆర్ఎస్ మద్దతు గా యువకులు



జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి నవంబర్ 20 బషీరాబాద్ మండలలోని క్యాద్గిరా గ్రామంలో యువకులు అంతా బిఆర్ఎస్ కే తమ ఓటు అంటూ ఇంటింటి ప్రచారంలో వివరించారు అందులో ముదిరాజ్ ల ఓట్లు కూడా రోహిత్ రెడ్డికేనాన్ని బషీరాబాద్ మండల ముదిరాజ్ సంఘం జనరల్ సెక్రెటరీ మంతట్టి శ్రీనివాస్ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ యువకులు సిర్రెల్లి రమేష్, బంటు భీమ్,కొత్రిక నగేష్,పెద్ద శివప్ప, చిన్న శివప్ప తదితర గ్రామ యువకులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ పంపిణీ పక్కగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి




వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 20( జనవాహిని న్యూస్):పోస్టల్ బ్యాలెట్ పంపిణీ పక్కాగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణరెడ్డి అన్నారు.సోమవారం తాండూరు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో చేపట్టిన పోస్టల్ బ్యాలెట్ పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి, ఈ జిల్లాకు చెందిన, ఇతర జిల్లాలో పనిచేస్తున్న సిబ్బందికి, అత్యవసర సేవలు అందించే శాఖల సిబ్బందికి, అలాగే 80 సంవత్సరాలు దాటిన వయోవృత్తులకు మరియు 40 శాతం కన్నా ఎక్కువ అంగవైకల్యం ఉన్న దివ్యాంగులకు హోమ్ ఓటింగ్ కొరకు ఫామ్ 12, ఫామ్ 12 డి ద్వారా పోస్టల్ బ్యాలెట్ పంపిణీకి చేపట్టిన పనులను పరిశీలించారు. ఈనెల 21 నుండి 24 వరకు పోస్టల్ బ్యాలెట్ ల పంపిణీ పూర్తి కావాలని సిబ్బందికి సూచించారు. దాదాపు 7వేల పైచిలుకు పోస్టల్ బ్యాలెట్ లను అందించడం జరుగుతుందన్నారు.అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, తాండూరు అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించడం జరిగిందని అన్నారు. ఎన్నికలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, ఈనెల 30న నిర్వహించు పోలింగ్ ప్రక్రియ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మొత్తం 1133 కేంద్రాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో అవసరమైన సదుపాయాలన్నీ కల్పించడం జరిగిందని, ఓటర్లందరికి ఇప్పటి వరకు 50 శాతం ఓటర్ స్లిప్పులు అందించడం జరిగిందన్నారు. మిగిలిన స్లిప్పులన్నీ మూడు రోజులలో అందించడం జరుగుతుందని సూచించారు.

దీనితో పాటు సి- విజిల్ కు సంబంధించిన పాంప్లెట్లు, ఓటర్ గైడ్లెన్స్ కూడా అందించడం జరుగుతుందన్నారు. ఎన్నికలలో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎలాంటి ప్రలోభాలకు లొంగకూడదని సూచించారు. ఈరోజు నుండి ఎన్నికల సిబ్బందికి రెండో విడత శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎన్నికల నిబంధనల మేరకు పనులు చేపట్టడం జరుగుతుందని, ఇంతలో భాగంగా పొలిటికల్ పార్టీలు, పోటీలో ఉన్న అభ్యర్థులు సహకరించడం జరుగుతుందని తెలిపారు. నిబంధనల మేరకు ప్రచార కార్యక్రమాలను 24 గంటల ముందు ముగుస్తుందని, అందరి సహకారంతో స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.

సి - విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదులను 100 నిమిషాలలో పరిష్కరించడం జరుగుతుందని, పోటీలో ఉన్న అభ్యర్థులు చేస్తున్న ఖర్చులపై నిఘా ఉంచడం జరిగిందని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యయ పరిశీలకులు రత్నాకర్ కాలు, తాండూర్ రిటర్నింగ్ అధికారి శ్రీనివాసరావు, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి అనిల్ కుమార్, తహసీల్దార్ వెంకటస్వామి, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధులకు ఇంటి వద్దకే బ్యాలెట్

**- ఈనెల 23న బ్యాలెట్ అందజేత**



వికారాబాద్ రిటర్నింగ్ అధికారి రాహుల్ శర్మ

వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 20 (జనవాహిని న్యూస్):ఫామ్ - 12 డి ద్వారా పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న 80 సంవత్సరాల వయోవృద్ధులు మరియు 40 శాతం కన్నా ఎక్కువ గల వికలాంగులు తమ ఓటు హక్కును ఈనెల 23 వ తేదీన ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు వారి ఇంటి వద్దకే వచ్చి పోలింగ్ అధికారులు బ్యాలెట్ పత్రాలను అందజేస్తారని ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వికారాబాద్ రిటర్నింగ్ అధికారి రాహుల్ శర్మ ఒక ప్రకటనలో తెలియజేశారు. అలాగే అత్యవసర సేవలు అందించే ప్రభుత్వ ఉద్యోగులు కూడా పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును ఈనెల 24వ తేదీ నుండి 26వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు వికారాబాద్ రిటర్నింగ్ అధికారి కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లో వినియోగించుకోవాలని అన్నారు. పోలింగ్ విధులు నిర్వహిస్తున్న పోలింగ్ అధికారులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర) వికారాబాద్ నందు ఏర్పాటు చేసిన ఫెలిసిటేషన్ సెంటర్ లో ఈనెల 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు వినియోగించుకోవాలన్నారు.అదేవిధంగా ఎన్నికల విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు తమ ఓటు హక్కును ఈనెల 27 నుండి 29వ తేదీలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని రిటర్నింగ్ అధికారి రాహుల్ శర్మ సూచించారు.

# ఒత్తిడి లేకుండా కౌంటింగ్ చేయండి

## జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ నారాయణరెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 20 (జనవాహిని న్యూస్): ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతంగా కౌంటింగ్ విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి అన్నారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లకు వారి విధులపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ, ఎన్నికలలో ముఖ్యమైన ఘట్టం కౌంటింగ్ అని ఎలాంటి పొరపాట్లు జరగకుండా కౌంటింగ్ వీధులు నిర్వహించాలని సూచించారు. కౌంటింగ్ కొరకు కేటాయించబడిన సిబ్బంది అందరూ పూర్తి అవగాహనతో పాటు సమయస్ఫూర్తి కలిగి ఉండాలని, కౌంటింగ్ లో భాగంగా ముందుగా పోస్టల్ బ్యాలెట్ ను లెక్కించాలని అన్నారు. ఎన్నికల పరిశీలకుల ఆధ్వర్యంలో ఓట్ల లెక్కింపు నిర్వహించడం జరుగుతుందని, కౌంటింగ్ కేంద్రాన్ని పరిగి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ కేంద్రాలను అక్కడే ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఓట్ల లెక్కింపులో భాగంగా సిబ్బంది అందరికీ ఓటింగ్ యంత్రాలపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. రాండమైజేషన్ తర్వాత కౌంటింగ్ సెంటర్లను కేటాయించడం జరుగుతుందని, కేటాయించిన కౌంటింగ్ సెంటర్ కు సిబ్బంది అందరూ సకాలంలో హాజరుకావాలని, దూర ప్రాంతాల నుండి వచ్చేవారు ఒకరోజు ముందుగానే చేరుకోవాలని సూచించారు.

ప్రశాంతంగా ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా పద్ధతి ప్రకారంగా విధులు పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి చక్రపాణి, డిపిఓ తరుణ్ కుమార్, భూగర్భ జల వనరుల శాఖ అధికారిని దీపారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఒకటో నెంబర్ కు ఓటేయండి..

- కారుకు ఓటు వేస్తే కెసిఆర్ సీఎం అయినట్లే...
- కాంగ్రెస్ వాళ్ళ మాట విని మోసపోకండి
- వికారాబాద్ బి ఆర్ ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్20 ( జనవాహిని న్యూస్): నేను పక్కా లోకల్.. పొరుగోడు ఓటరుగా చేరి మనపై పెత్తనం చెలాయిస్తున్నాడు. ఎన్నికల ముందు ఓట్లు వేయించుకొని ఎన్నికల అనంతరం పట్నంలో మకాం వేస్తాడు. అలాంటివారు ఎన్నికల్లో గెలిస్తే వికారాబాద్ అభివృద్ధి ఎట్లా జరుగుతది. వికారాబాద్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే బి ఆర్ ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన పట్లూర్ ఘనాపూర్ మొగలిగుండ్ల కొమిషట్ పల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో పుట్టి తెలంగాణ రాష్ట్రంలోని మర్పల్లిలో ఓటరు నమోదు చేసుకొని ఎన్నికల పోటీ చేసి గెలుపొందాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు ఇప్పటికే నాన్ లోకల్ అభ్యర్థిగా ఉన్న వ్యక్తిని గెలిపించి వికారాబాద్ అన్ని రంగాల్లో నష్టపోయిందని మరోసారి అవకాశం ఇస్తే నియోజకవర్గం మొత్తం కుంటుపడుతుందని అన్నారు తాను వికారాబాద్ నియోజకవర్గ కేరెల్లి గ్రామానికి చెందిన పక్కా లోకల్ వ్యక్తిని వికారాబాద్ లో నివాసం ఉంటూ ప్రజలకు ఎల్లవేళ అందుబాటులో ఉంటున్నానని తనను గెలిపిస్తే ప్రజలకు సేవ చేస్తానని అన్నారు ఇప్పటికే ఒకసారి ప్రజలు తనను గెలిపించాలని కొంత మేరకు అభివృద్ధి చేశానని కరోనా కారణంగా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయలేకపోయానని మరోసారి అవకాశం ఇస్తే అన్ని రంగాల్లో వికారాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు 11 సార్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని వికారాబాద్ నుంచి మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ ఎమ్మెల్యేగా మంత్రిగా కొనసాగిన ఏ మేరకు అభివృద్ధి చేశారో ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బహుజనుల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను చేపట్టి అన్ని రంగాల వారికి అందే విధంగా కృషి చేశారని అన్నారు వికారాబాద్ నియోజకవర్గానికి వస్తే సుమారు 239 కోట్లు విద్య రంగానికి మంజూరు చేశారని అన్నారు 235 కోట్లతో మెడికల్ కళాశాల నిర్మాణం ప్రభుత్వ జూనియర్ కాలేజ్ అదనపు గదుల నిర్మాణం కోసం రెండు కోట్ల 30 లక్షలు లైబ్రరీ భవన నిర్మాణం కోసం కోటి 70 లక్షలు మంజూరు చేసి పూర్తి చేసామని అన్నారు అలాగే వైద్యం కోసం 76 కోట్ల 45 లక్షలు మంజూరు జరిగిందని అందులో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం కోసం 30 కోట్లు క్రిటికల్ కేర్ విభాగం కోసం 28 కోట్ల 34 లక్షలు ఆయుష్ ఆసుపత్రి కోసం 15 కోట్లు సెంట్రల్ డ్రగ్ స్టోర్ కోసం మూడు కోట్ల ఆరు లక్షలు మంజూరు జరిగిందని పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు అలాగే గ్రామీణ ప్రాంతాల మౌలిక సదుపాయాల కోసం 337 కోట్ల 23 లక్షల రూపాయలు మంజూరు జరిగిందని అన్నారు మిషన్ భగీరథ కోసం 100 కోట్లు మున్సిపాలిటీల్లో జంక్షన్ల సుందరీకరణ కోసం 60 కోట్లు నూతన కలెక్టరేట్ భవన నిర్మాణం కోసం 61 కోట్లు పట్టణ ప్రగతి కోసం 19 కోట్ల 96 లక్షలు ప్రధాన రోడ్ల పునర్నిర్మాణం కోసం 11 కోట్లు మౌలిక వసతుల కోసం 68 కోట్ల 34 లక్షలు శివరెడ్డిపేట చెరువు అభివృద్ధి కోసం ఐదు కోట్లు డంపింగ్ యార్డ్ కోసం మూడు కోట్లు పిఎసిఎస్ గోడౌన్ల నిర్మాణం కోసం రెండు కోట్లు గిరిజన భవన్ కోసం కోటి పది లక్షలు నైట్ షెల్టర్ ల కోసం 43 లక్షలు అమరుల స్తూపం కోసం 25 లక్షలు జిల్లా పరిషత్ భవన నిర్మాణం కోసం ఐదు కోట్ల 15 లక్షలు మంజూరు జరిగిందని నిర్మాణం జరుగుతుందని అన్నారు ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో రెండు నెలల్లో అభివృద్ధి చేశామని అన్నారు కరోనా కారణంగా మిగతా రెండు సంవత్సరాలు అభివృద్ధి చేయలేకపోయామని వివరించారు వికారాబాద్ అభివృద్ధి కోసం మాస్టర్ ప్రణాళిక సిద్ధం చేశామని వరుస క్రమంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు వికారాబాద్ అభివృద్ధి కేసీఆర్ తో సాధ్యమేనని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సాధ్యం కాదని అన్నారు తాను పక్కా లోకల్ అని తన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడానికి అనేకసార్లు అసెంబ్లీలో మాట్లాడి వికారాబాద్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలియజేశారు మరోసారి అవకాశం ఇస్తే మిగిలిపోయిన సమస్యలను పరిష్కరించి అభివృద్ధి చేస్తానని అన్నారు గతంలో గెలుపొందిన పాలకులు వికారాబాద్ అభివృద్ధి గురించి ఏనాడు అసెంబ్లీలో మాట్లాడిన దాఖలాలు లేవని అన్నారు వారు గెలుపొందిన తర్వాత పట్నంలో కాలం గడపడంతోనే సరిపోతుందని అన్నారు వికారాబాద్ ప్రాంతానికి



చెందిన వ్యక్తులు కానందున ఇక్కడి సమస్యలను అభివృద్ధిని గాలికి వదిలిన కారణంగా ఈ ప్రాంతం కుంటుబడి ఉందని అన్నారు తాను లోకల్ వ్యక్తి అయినందున తన ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కంకణం కట్టుకున్నట్లు తెలియజేశారు ప్రజలంతా మరోసారి ఆశీర్వదిస్తే వారి కష్టాలను పరిష్కరిస్తానని అన్నారు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన విషయం ఆయన ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో మర్పల్లి జెడ్పిటిసి మధుకర్ వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి పట్లూర్ గ్రామ సర్పంచ్ దేవరదశి ఇందిరా అశోక్ ఘనపూర్ సర్పంచ్ ఉప సర్పంచ్ అంజయ్య శంకర్ జంషద్ పూర్ సర్పంచ్ నూరుద్దీన్ రైతుబంధు అధ్యక్షుడు నాయబ్ గౌడ్ మండల టిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి సీనియర్ నాయకులు డి అశోక్ గ్రామ అధ్యక్షులు అశోక్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవి మోహన్ వికాస్ అంజయ్య బాలేష్ మోహిష్ షఫీ తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ స్టీరింగ్ ఢిల్లీ చేతిలో పెడితే మళ్లీ గల్లీలో పోరాటాలు చేయక తప్పదు

## కెసిఆర్ సంక్షేమ పథకాలే తెలంగాణ ప్రజలకు రక్షు


## -కారు గుర్తుకు ఓటు వేసి... కావాల్సినంత అభివృద్ధి చేసుకుందాం

## మరో సారి ఆశీర్వదించండి అభివృద్ధి కి ఓటేయండి



వికారాబాద్ జిల్లా స్టాపర్ నవంబర్ 20 (నర్సింగ్) వికారాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్ కొంసెట్ పల్లి మొగిలిగుండ్ల,పట్లూరు ఘనపూర్, గ్రామాలలో ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ వారికి స్థానిక నాయ కులు కార్యకర్తలు,డప్పు చప్పుళ్లతో, మహిళలు కొలాటాలతో, బతుకమ్మలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో కరెంటు కోతలు, రైతు ఆత్మహత్యలు ఉండేవని కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వడంతో పాటు రైతులకు పెట్టుబడి సాయం రైతుభీమా పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. మళ్లీ అధికారంలోకి రాగానే ఇవన్నీ అమలు చేస్తాంఆసరా పెన్షన్? 5016, దివ్యంగుల పెన్షన్?6000లివృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బీడికార్మీ కులకు ప్రభుత్వం?2016 ఉన్న ఆసరా పెన్షన్ ?5016కు పెంచి అండగా నిలుస్తోంది..
దివ్యంగుల పెన్షన్ ?4016 నుంచి ?6000లకు పెంచి ఏ దిక్కులేని దివ్యంగులకు తెలంగాణ ప్రభుత్వం భరోసా ఇస్తుంది. 400లకే గ్యాస్ సిలిండర్ గ్యాస్ సిలిండర్ ధరలకు పెంచి కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజల నడ్డివిరుస్తుంటే.ప్రజలకు గ్యాస్ భారం పడొద్దనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ మళ్ళీ అధికారంలోకి రాగానే ?400లకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నట్లు ప్రకటించారు. కేసీఆర్ భీమా..ప్రతి ఇంటికి ధీమా తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ? 5లక్షల భీమా సదుపాయం కల్పించి సీఎం కేసీఆర్ తెలంగాణ వ్యాప్తంగా 93 లక్షల కుటుంబాలకు అండగా నిలబడబోతున్నారు. ఇన్ని రోజులు వ్యవసాయ భూమి ఉంటేనే భీమా వచ్చేది.ఇప్పుడు తెల్లరేషన్ కార్డున్న ప్రతి కుటుంబానికి ?5లక్షల భీమా . కేసీఆర్ ఆరోగ్య రక్ష కేసీఆర్ ఆరోగ్య రక్ష పథకం ద్వారా ప్రస్తుతం ? 5లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తుండగా...మళ్లీ అధికారంలోకి రాగానే ? 15లక్షల వరకు అందించనున్నట్లు సీఎం కేసీఆర్ మేనిఫెస్టో లో పెట్టారు. గౌరవ సీఎం శ్రీ కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమాభివృద్ధిని అలాగే బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించి నవంబర్ 30వ తేదిన జరిగే ఎన్నికల్లో కారు గుర్తును ఓటు వేసి మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని.వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ప్రజలను కోరారు.


# బీఆర్ఎస్ కు భారీ షాక్.. కాంగ్రెస్ లోకి కౌన్సిలర్ లు





మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. కాంగ్రెస్ పార్టీలోకి పట్టణానికి చెందిన ఇద్దరు కౌన్సిలర్ లు అదేవిధంగా కాసిపేట్ మండలానికి చెందిన పలువురు ఉపసర్పంచ్ లు చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం వినోద్ వెంకటస్వామి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా గడ్డం వినోద్ మాట్లాడుతూ టీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ప్రజలు ఏ విధంగా కూడా బాగుపడ లేదని అన్నారు. నియోజకవర్గం విషయానికి వస్తే పట్టణాన్ని ఇటు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పూర్తిగా విఫలమయ్యాడని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇస్తే బెల్లంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. చేరిన వారిలో బకౌన్సిలర్లు రాములు నాయక్, మధు లు, ఉపసర్పంచ్ లు ఉన్నారు.

# భారీ మెజారిటీ తో గెలిపించడానికి చేవెళ్ల నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారు



శంకర్ పల్లి/
చేవెళ్ల ఎమ్మెల్యే గా కాలే యాదయ్య ను భారీ మెజారిటీ తో గెలిపించడానికి చేవెళ్ల నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారని శంకర్ పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సా త విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ అన్నారు, సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎల్లపుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తారని అన్నారు,శంకర్ పల్లి మున్సిపల్ నుంచి బిఆర్ ఎస్ అభ్యర్థి కాలే యాదయ్య కు భారీ మెజారిటీ ఇవ్వడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

# ఇంటింటికి ఆరు గ్యారెంటీలు జలాల్ పూర్, రేవణపల్లి గ్రామాల్లో ప్రచారం



భువనగిరి/ పోచంపల్లి మండలంలోని జలాల్ పూర్, రేవణపల్లి గ్రామా ల్లో సోమవారము భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఇంటింటికి కాంగ్రెస్ ప్రచారం నిర్వహిం చారు .కాంగ్రెస్ పార్టీ ప్రకటిం చిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించి చేయి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రార్థించారు. ఓడిపోతున్న శేఖర్ రెడ్డిని ఓదార్చడానికి కేటీఆర్ నియోజకవర్గానికి వచ్చి రోడ్ షో నిర్వహిస్తుండగా నిరుద్యోగులు ఉద్యోగాలెక్కడ అని ప్రశ్నించినందుకు చెత్త నా కొడుకులు అని దూషించడం జరిగింది. వీళ్ళ మాటలకు హద్దు అదుపు లేకుండా పోయిందని కాంగ్రెస్ పార్టీని గెలిపించి సరైన బుద్ధి చెప్పాలని అన్నారు. రేవనపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీకి చెందిన 10 మంది నాయకులు కుంభం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్, సిపిఐ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, మహిళా విభాగం, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



జిహెచ్ఎంసి ప్రతినిధి లక్ష్మినారాయణ నవంబర్ 20: ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి విజ యాన్ని కాంక్షిస్తూ సోమవారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ 6 వ వార్డు కౌన్సిలర్ బర్ల మంగ యాదవ్ ఆధ్వర్యంలో మైనార్టీ మరి యు ఉద్యమ, వడ్డెర కు సంఘాల నాయకులు భారీగా సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి పార్టీలో చేరిన వారిని కండువాలు కప్పి అభినందిస్తూ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వడ్డెర,మైనార్టీ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు.

# గడప గడపకి ప్రచారం నిర్వహించిన BRS పార్టీ అభ్యర్థి నోముల భగత్ సతీమణి నోముల భవాని



హాలియా గడప గడపకి ప్రచారంలో భాగంగా బి ఆర్ ఎస్ ప్రభుత్వం సీఎం కెసిఆర్ గారితోనే రాష్ట్ర ప్రజలకు శ్రీరామరక్ష అని అన్నారు .నాగార్జున సాగర్ నియోజకవర్గం మరింత అభివృద్ధి కొనసాగాలని అంటే ప్రజల మధ్యలో ఉండే నాయకుడు నాగార్జున బి ఆర్ ఎస్ అభ్యర్థి నోముల భగత్ ని భారీ మెజార్టీ తో గెలిపించలని కోరారు. ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ జొన్నగడ్డ రమేష్ రెడ్డి, సురేష్ రెడ్డి, పి ఎ సి ఎస్ ఛైర్మన్ మందడి నాగేందర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ నాగరాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు కనగంటి శేఖర్, పున్న సత్యం, నర్సింగ్ నాగయ్య, పాపాకంటి గిరి, పగడోజు పద్మ, బాలబోయిన కవిత, మాజీ ఎంపీటీసీ రెమడల అలివేలు, మాజీ సర్పంచ్ ఈట నర్సింహ, నిరుడు పద్మమాకర్, రెమడాలా దుర్గ,రాజు,గ్రామ ప్రజలు మహిళలు,తదితరులు పాల్గొన్నారు

# మా ప్రతి ఓటు మీకే

## కుత్బుల్లాపూర్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, కమ్మ సామాజిక వర్గ నాయకులు.





అభ్యుదయం. నవంబర్. కుత్బుల్లాపూర్ 21. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు కమ్మ సామాజిక వర్గానికి చెందిన పలువురు కార్యకర్తలు కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హనుమంత్ రెడ్డి కె మేమంతా మద్దతు పలుకుతున్నాం మా ఓట్లన్నీ ఏకపక్షంగా కాంగ్రెస్ పార్టీకి వేస్తామని సభా ముఖంగా తెలియజేశారు.

# జగద్గిరిగుట్ట డివిజన్ లో బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ ఎన్నికల ప్రచారం..



అభ్యుదయం. కుత్బుల్లాపూర్ . నవంబరు 21. జగద్గిరిగుట్ట డివిజన్ లోని శివనగర్, శిరిడి హిల్స్, కూనమహాలక్ష్మీ నగర్, రాజీవ్ గృహకల్ప లో ఈరోజు కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ స్థానిక బీజేపీ నేతలతో కలిసి ప్రచారం చేపట్టారు. ఈనెల 30 వ తేదీన జరగబోయే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుపై ఓటేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గతంలో జగద్గిరిగుట్టకు బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, తాను ఎమ్మెల్యేగా గెలిచాక జగద్గిరిగుట్టను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. పేదలందరికీ ఇండ్లతో పాటు రేషన్ కార్డులు, పెన్షన్లు ఇప్పించే బాధ్యత తనదని తెలిపారు.పలు కాలనీల నుండి వివిధ పార్టీలకు చెందిన యువకులు పెద్ద ఎత్తున శ్రీశైలం గౌడ్ సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జెకె శేఖర్ యాదవ్, బీజేపీ డివిజన్ అధ్యక్షులు పున్నారెడ్డి తో పాటు పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# కె సి ఆర్ ని గద్దె దించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ : బండి రమేష్



అభ్యుదయం - కూకట్ పల్లి (నవంబర్ 20):- కూకట్ పల్లి నియోజకవర్గం లోని మూసాపేట్ డివిజన్ అభిబ్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించిన స్థానిక కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్, నియోజకవర్గం కోర్డినేటర్ డాక్టర్ సత్యం శ్రీరంగం. మూసపేట్, ఫతే నగర్ డివిజన్ కాలనీ లలో పాదయాత్ర చేస్తూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆరు గ్యారంటీ ల పథకాలను వివరించారు. ఈ సందర్భంగా స్థానిక బా రా స నాయకులపై ప్రజలు దుమ్మెత్తి పోశారు పెన్షన్ ఇవ్వడం లేదు అని ఇండ్లు ఇవ్వలేదు అని ఏ పథకం కూడా మాకు అందట్లేదు మా ఓట్ల తో గెలిచి గద్దెకి కూర్చోని మమ్ములను మా బాధలను వినే నాథుడు లేడని బండి రమేష్ కు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బా రా స నాయకులారా ఈ ప్రజలను మోసం చేసి ఎన్ని రోజులు గద్దెమీద కూర్చుంటారు ప్రజలను మరిచిపోయి ఖాళీ భూముల వేటలో ఉండి కబ్జాలు లకు ప్రణాళిక వేసుకుంటున్నారా ఇంకా మీ ఆటలు సాగవ్ మీకు నూకల చెల్లాయి అంటూ అని మీకు నేను ఉన్నాను మీకు ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలు ఆర్టీసీ బస్సు లో ఉచితంగా ప్రయాణం చేయవచ్చు అని అన్నారు నేను మీకు మరో పిజెఆర్ అను అవుతాను అని అన్నారు. నా రాజకీయ ఆలోచన ప్రస్తావన పిజెఆర్ తోనే మొదలయిందని అని అన్నారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుట్ రమేష్, నర్సింహా మహిళా అధ్యక్షులు భారతమ్మ, రమాదేవి కనకయ్య శ్రీనివాస్, చారీ తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి జనసేన లో బారి చేరికలు : ముమ్మారెడ్డి ప్రేమ కుమార్




అభ్యుదయం - కూకట్ పల్లి (నవంబర్ 20):- కూకట్పల్లి నియోజకవర్గం,ఫతేనగర్ డివిజన్,గౌతమ్ నగర్ లో సోమవారం ఎన్నికల పార్టీ కార్యాలయం ప్రారంభించిన బిజెపి బలపరిచిన జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్.మాజీ కార్పొరేటర్ కృష్ణా గౌడ్, డివిజన్అధ్యక్షులు ఉదయ్, అస్లాం ఖాన్ ఆధ్వర్యంలో ఫతేనగర్ డివిజన్ లో భారీగా చేరికలు. పవన్ కళ్యాణ్ నాయకత్వం జనసేన పార్టీ సిద్ధాంతాలు మరియు నరేంద్ర మోదీ సుపరిపాలన నచ్చి దాదాపు 200 మంది జనసేన పార్టీలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహేందర్, మల్లేష్, రేవప్ప, నరేష్, ప్రమోద్, గోపాల్, వెంకటేశ్వర్లు, ప్రసాద్ బిజెపి నాయకులు, కార్యకర్తలు, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## పోరాట పటిమను కనబర్చలేక చతికిల ..!

ప్రపంచకప్‌ను ఆస్ట్రేలియా ఎగరేసుకుపోయింది. ఆషామాషీగా కాకుండా పక్కాగా, సమిష్టి పోరాటంతో ఆసిస్ ప్లేయర్లు పోరాడారు. వారి పోరాటంతో పోల్చుకుంటే టీమిండియా సభ్యులు ఎక్కడా పోరాటపటిమ కనబర్చలేక పోయారు. లీగ్ దశలో 9, తరవాత సెమీఫైనల్లో కలిపి గత పది పోటీల్లో చూపిన తెగువ ఫైనల్ మ్యాచ్‌లో ఎక్కడా కానరాలేదు. టాస్ ఓడితే ఎలా బ్యాటింగ్ చేయాలో ముందే నిర్ణయించుకుని ఉంటారు. ఎలా దూకుడుగా ఆడాలో వ్యూహం పన్ని ఉంటారు. కానీ మైదానంలో మాత్రం అలాంటిదేమీ కనబడలేదు. శుభమన్‌గిల్ ఔట్ అయ్యాక కూడా కెప్టెన్ రోహిత్‌శర్మ దూకుడుగా ఆడాడు. మైదానంలో పరుగుల వేగాన్ని పెంచాడు. అప్పుడు రన్ రేట్ 7పైనే ఉంది. దురదృష్టవశాతాత్తు శర్మ ఔట్ అయ్యాక కోహ్లీ, కెఎల్ రాహుల్, సూర్య కుమార్ యాదవ్ ఇలా అంతా విఫలమయ్యారు. శ్రేయస్ అయ్యర్ ఔట్ కూడా అనుమానాస్పదమే. ఇలా ఒకరివెనక ఒకరుగా ఔట్ కావడం గమనార్హం. గట్టిగా పోరాడాలన్న తపన ఎక్కడా బ్యాటర్లలో కనిపించ లేదు. దూకుడు ప్రదర్శించలేక పోయారు. బ్యాంటింగ, బౌలింగ్,ఫీల్డింగుల్లో పూర్తిగా విఫల మయ్యారు. గత పది మ్యాచుల్లో ఆడిన తెగువ, పోరాటం క్కడా కనిపించలేదు. ఓ కల లాంటి పరుగుకు ... పీడకల లాంటి ముగింపు! ఇలా అద్భుత అవకాశం చేజారింది.. ప్రారంభం నుంచి పరుగుల వరద పారించి.. వికెట్ల వేటలో దూసుకుపోయి.. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టి.. పదికి పది మ్యాచ్‌లూ గెలిచి ప్రత్యర్థులకు అందనంత ఎత్తులో నిలిచిన అజేయ శక్తి ఆఖరి మెట్టుపై బోల్తా కొట్టింది. ఆశల పల్లకిలో ఊరేగుతూ అద్భుత ముగింపు కోసం ఎదురుచూసిన అభిమానులను తీవ్ర నిరాశకు గురి చేస్తూ టీమ్‌ఇండియా వన్డే ప్రపంచకప్ ఫైనల్లో పరాజయం పాలైన తీరు మాత్రం తట్టుకోలేని విధంగా ఉంది. దీంతో




క్రికెటర్ల మనసులు ముక్కలయ్యాయి. ఫైనల్ వరకు అప్రతిహాత విజయాలతో దూసుకొచ్చిన టీమిండియాకు ఫైనల్లో పోరాట పటిమ కనబర్చక పోవడం ఆశ్చర్యానికి గురి చేసింది. ఈసారి కప్పు మనదే అన్నంతగా టీమిండియా బలాన్ని ప్రదర్శించింది. అలాంటి అంచనాలను తలకిందులు చేస్తూ రోహిత్ సేనను ఫైనల్లో మట్టికరవడం నిరాశకు గురిచేసేదే. తొలుత బ్యాటింగ్‌లో టీమిండియాను తక్కువ పరుగులకే అవుట్ చేసిన ఆస్ట్రేలియా ఆ తర్వాత సునాయా సంగా లక్ష్యాన్ని ఛేదించి ఆరోసారి ప్రపంచకప్‌ను ముద్దాడింది. టీంఇండియా నిర్ణీత 50 ఓవర్ లలో 240 పరుగులు చేయడానికి అపసోపాలు పడింది. తొలి పది ఓవర్ల ఆటను విశ్లేషిస్తే మూడువందల పరుగులు దాటుతుందని అంచనా వేశారు. నిజంగా అలా జరిగివుంటే కొంతయినా పోరాటం చేసేందుకు బౌలర్లకు అవకాశం ఉండేది. పిచ్ బౌలింగ్‌కు అనుకూలిస్తుందన్న అంచనాలు నిజం చేస్తూ కంగారు బౌలర్లు కట్టడి చేశారు. రోహిత్ శర్మ ధాటిగా ఆడినా శుభ్‌మన్ గిల్ ఆదిలోనే అవుట్ కావడంతో టీమిండియాకు షాక్ తగిలింది. ఓ రకంగా చెప్పాలంటే రోహిత్‌శర్మ వెనుదిరిగడంతో భారత్ కష్టాలు మొదలయ్యాయి. కేవలం 31 బంతుల్లో 47 పరుగులు చేసి రోహిత్ వెనుదిరిగాడు. శ్రేయస్స్ అయ్యర్ ఇలా వచ్చి అలా అవుటైపోవడంతో భారత్ స్వల్ప వ్యవధిలోనే మూడు వికెట్లు కోల్పోయింది. 81 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి టీమిండియా కష్టాల్లో పడింది. పిచ్ నెమ్మదించడంతో బ్యాట్‌పైకి బంతి అస్సలు రాకపోవడంతో విరాట్ కోహ్లీ, రాహుల్ ఆచితూచి ఆడారు. 81 పరుగుల 148 పరుగుల వరకు మరో వికెట్ పడకుండా జాగ్రత్త పడ్డారు. కనీసం ఒక్క ఫోర్ కూడా కొట్టే సాహసం చేయలేదు. విరాట్, రాహుల్ నెమ్మదించడంతో పరుగులు రావడమే గగనమైపోయింది. ఈక్రమంలో విరాట్ కోహ్లీ వరుసగా అయిదో అర్ధ సెంచరీని పూర్తి చేసుకున్నా కానీ తరవాత ఔటవ్వడంతో ఆశలు నీరుగారాయనే చెప్పాలి. ఎన్నో ఆశలు పెట్టుకున్న సూర్యకుమార్ యాదవ్ కూడా 28 బంతుల్లో 18 పరుగులు చేసి అవుటై టీమిండియా ఆశలపై నీళ్లు పోశాడు. కనీసం 250

పరుగులైనా చేస్తుందనుకున్న భారత్... బౌలర్లు సమర్థంగా బౌలింగ్ చేయడంతో 240 పరుగులకే కుప్ప కూలింది. టీమిండియా బౌలర్లు మ్యాచ్‌ను బలంగానే ప్రారంభించారు. ఆరంభంలోనే వార్నర్ వికెట్ తీసి షమీ శుభారంభం ఇచ్చాడు. ఆ తర్వాత మిచెల్ మార్ష్, స్టీవ్ స్మిత్ కూడా వెంటనే అవుటవ్వడంతో ఆసిస్ 47 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. మ్యాచ్‌లో టీమిండియా బౌలర్లు పట్టు బిగించేలానే కనపడ్డారు. కానీ ట్రానిస్ హెడ్ అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. 120 బంతుల్లో 137 పరుగులతో కంగారులకు మరచిపోలేని విజయం అందించాడు. లబుషేన్.. ట్రానిస్ హెడ్‌కు మంచి సహకారం అందించాడు. అయితే గెలుపు మనదే అన్న భరోసాలో ఉన్న సమయంలో టీమిండియా ఓటమిని 140 కోట్ల మంది భారతీయులు జీర్ణించుకోలేకపోతున్నారు. మనవాళ్లు విజయం సాధిస్తారు.. 20 ఏళ్ల కింద ఆసీస్ చేతిలో ఎదురైన పరాభవానికి బదులు తీర్చుకుంటారని ఎదురుచూసిన వారిని ఓటమి ఎంతో బాధిస్తోంది. అయితే, ఈ మ్యాచ్‌లో 47 పరుగులకే మూడు వికెట్లు తీసిన మన బౌలర్లు.. ఆ తర్వాత ఒక వికెట్ కూడా పడుగొట్టలేక పోయారు. అందుకు కారణం లేకపోలేదు. పగటి సమయంలో మొదట బౌలింగ్‌కు అనుకూలిం చిన స్టేడియం పిచ్.. ఆ తర్వాత పిచ్‌పై తేమ పడేకొద్దీ బ్యాటింగ్‌కు అనుకూలంగా మారి పోయింది. అనగా ఎండ తీవ్రత తగ్గి చల్లటి వాతావరణ వచ్చే సమయానికి పిచ్ క్రమంగా బ్యాటింగ్‌కు అనుకూలించింది. దీంతో సెకండ్ బ్యాటింగ్‌కు దిగిన ఆసీస్ ఈజీగా టార్గెట్ చేధించింది. పిచ్‌పై ముందుగానే ఓ అంచనాకు వచ్చిన ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్ ఈ కారణంగానే టాస్ గెలిచిన వెంటనే బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో ఆసీస్ బౌలర్లు తమ సత్తా చాటారు. విపరీతమైన స్వింగ్ తిరిగింది. దీంతో భారత బ్యాటర్లు పరుగులు చేయడం ఇబ్బందిగా మారింది. మొత్తంగా రెండు దశాబ్దాల తర్వాతా అదే దృశ్యం 2003 పునరావృతం అయ్యింది. అంతిమ సమరంలో రోహిత్ సేన బోల్తా కొట్టింది. మన ప్రయాణం పడుతూ లేస్తూ సాగి ఉంటే.. అదృష్టం వల్లే మన జట్టు ముందంజ వేసి ఉంటే.. జట్టులో ఏవైనా లోపాలు కనిపించి ఉంటే.. ఆశలు, . ప్రపంచకప్పును భారత్ మూడోసారి సాధిస్తుందనే అనుకున్నాం. కానీ ఊహించనిది జరిగింది.. కల చెదిరింది..

# కాంగ్రెస్ కావాలా కరెంట్ కావాలా:కేటీఆర్

వలిగొండ నవంబర్ 20 రాయల్ పోస్టు న్యూస్: ఎన్నికలు రాగానే కాంగ్రెస్, బిజెపి లు ప్రజలను ఆగమాగం చేస్తాయని ఓటు వేసేటప్పుడు ప్రజలు ఒక్కసారి ఆలోచించాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు విజ్ఞప్తి చేశారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన రోడ్ షోలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఇప్పటికే ఎన్నో చాన్సులు ఇచ్చినా మళ్ళీ ఇప్పుడొచ్చి మరో చాన్స్ అడుగుతున్నారని ఎద్దేవా చేశారు. ఈ క్రమంలోనే కేసీఆర్ ను ఓడించేందుకు కాంగ్రెస్ బయలుదేరిందని, కరెంట్ కావాలో కాంగ్రెస్ కావాలో ప్రజలు ఆలోచించుకోవాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మీ జిల్లాలో ఎవరైనా చనిపోతే స్నానం చేయడానికి నీళ్ల కోసం కరెంట్ లేదని ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి కేసిఆర్ పాలనలో రాష్ట్రంలో 24 గంటల కరెంట్ ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు.కరెంట్ పై రేవంత్ రెడ్డికి అనుమానం ఉంటె కరెంట్ తీగలను పట్టుకోవాలని చురకలంటించారు. కరెంట్ పై మాట్లాడే అర్హత కాంగ్రెస్ నేతలకు లేదన్నారు.గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తాగునీటి సమస్య ఉండేదని బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో కరెంట్ సమస్య, తాగు నీటి సమస్యలు పరిష్కరించుకున్నామని స్పష్టం చేశారు. ఎవరు ఎన్ని చెప్పిన వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు.ఫైళ్ల శేఖర్ రెడ్డికి 2018 ఎన్నికల్లో మండలంలో మెజార్టీ తగ్గిందని ఈసారి అత్యధిక మెజార్టీ ఇవ్వాలని కోరారు. డిసెంబర్ తర్వాత 4 కొత్త పథకాలు వస్తున్నాయని కోడళ్లందరికి నెలకు 3 వేల రూపాయల సాయం అందిస్తామని కేటీఆర్ పేర్కొన్నారు.రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డుదారులందరికి సన్నబియ్యం ఇస్తామని అన్నారు. ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయల జీవిత భీమా,400 రూపాయలకు గ్యాస్ సిలిండర్ అందిస్తామన్నారు. తెలంగాణకు ఉన్న ఏకైక గొంతు కేసిఆర్ అని ఆయనను ఓడించేందుకు కాంగ్రెస్ బయలుదేరిందని ఎద్దేవా చేశారు.నవంబర్ 30న కారు గుర్తుకు ఓట్లు వేసి డిసెంబర్ 3న కేసిఆర్ ను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, వంగాల వెంకన్న గౌడ్, ఇందూరు విద్యాసంస్థల చైర్మన్ రేపాక ప్రదీప్ రెడ్డి, మార్కెట్



కమిటీ చైర్మన్ ఫైళ్ల రాజవర్ధన్ రెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా కో ఆర్డినేటర్ కొల్పుల అమరెందర్, మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్లు సురకంటి వెంకట్ రెడ్డి,చిట్టెడి వెంకట్రాం రెడ్డి,రైతు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్ పడమటి మమత నరేందర్ రెడ్డి, మాజీ ఎంపిపి చిట్టెడి జనార్దన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్, మత్స్యగిరి దేవస్థానం మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కూనపురి కవిత రాములు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ అహంకారానికి..ప్రజల ఆత్మగౌరవానికి మధ్య పోరు

- ఓటమి భయంతోనే కాంగ్రెస్‌పై పదేపదే విమర్శలు
- తెలంగాణలో రెండుసార్లు కెసిఆర్‌కే అధికారం ఇచ్చారు
- కాంగ్రెస్ ఈ పదేళ్లో అధికారంలో లేనే లేదు
- కాంగ్రెస్‌కు గతంలో అధికారం ఇచ్చారనే వాదనే తప్ప
- యువతకు జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఆదుకుంటాం
- ప్రత్యేక ఇంటర్వ్యూలో పిసిసి చీఫ్ రేవంత్ వెల్లడి

హైదరాబాద్,నవంబరు 20: ఈ ఎన్నికలకు తెలంగాణ ఆత్మగౌరవానికి, కెసిఆర్ అహంకారానికి జరుగుతున్న పోరాటమని తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత కెసిఆర్‌కు రెండుసార్లు అధికారం కట్టబెడితే దొరహంకారంతో కెసిఆర్ తెలంగాణ ఆకాంక్షలను తుంగలో తొక్కారని, కుటుంబ పాలనకు తెరతీసారని అన్నారు. కాంగ్రెస్‌కు ఎన్నోసార్లు అవకావం ఇచ్చినా.ఏమీ చేయలేకపోయిందన్న కెసిఆర్ ఆరోపణలను ఆయన తిప్పికొట్టారు. ఎన్నికల సందర్భంగా ఆయన ఆర్‌ఎన్‌ఎ ప్రతినిధికి ఇచ్చిన ఇంటర్వ్యూలో కెసిఆర్ తీరును ఎండగట్టారు. కెసిఆర్‌కు మాత్రమే ప్రజలు రెండుసార్లు అవకాశం ఇచ్చారని, కాంగ్రెస్ ఎక్కడా ప్రత్యేక తెలంగాణలో గెలవలేదన్నారు. సోనియా తెలంగాణ ఇవ్వకుంటే కెసిఆర్ కుటుంబం ఎక్కడ ఉండేదని అన్నారు. ఎన్నికల సభల్లో కేసీఆర్ చేస్తున్న ఆరోపణలు చూస్తుంటే కాంగ్రెస్ విజయం ఖాయమైందని అన్నారు. కాంగ్రెస్ లక్ష్యంగా వారు చేస్తున్న ఆరోపణలు చూస్తుంటే ఓటమి భయం పట్టుకుందని ప్రజలు గుర్తించారని అన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించి 80 నుంచి 85 సీట్లతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడనుందని ధీమా వ్యక్తం చేశారు.

'హంగ్ ఏర్పడి సంకీర్ణ ప్రభుత్వం వస్తుందన్న చర్చను బీజేపీ, బీఆర్ఎస్ లేవదీస్తున్నాయని ఇదంతా వారి ఓటమిని సూచిస్తోందని అన్నారు. ఏ సర్వేలు చూసినా కాంగ్రె÷-సకు 40 నుంచి 45 శాతం మధ్యలో ఓట్లు వస్తున్నాయని తెలుతోందని, 80 నుంచి 85 సీట్లతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడబోతోందని ధీమా వ్యక్తం చేశారు. నిజాం నిరంకుశ పాలన, సమైక్య పాలకుల ఆధిపత్యం, తెలంగాణ ఏర్పడిన తర్వాత జరిగిన పాలనా విధ్వంసంగా మూడు దశల్లో చూడవచ్చు. తెలంగాణ ఏర్పాటు తర్వాత కెసిఆర్ నిజాం నిరంకుశ పాలనను తలపిస్తున్నారని అన్నారు. సమైక్య పాలనలో లేని ఆధిపత్య ధోరణి కనబర్చడం ద్వారా నయా నియంతగా కెసిఆర్ అవతరించారని అన్నారు. దీనినే ప్రజలు జీర్ణించుకోవడం లేదని, అందుకే కెసిఆర్ ఓటమికే ప్రజలు ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు. దీంతో స్వేచ్ఛ, సమానత్వం, సమాన అభివృద్ధి కోసం మరోసారి ఉద్యమించాల్సిన పరిస్థితి ఏర్పడిందని రేవంత్ అన్నారు..ఈ ఎన్నికల్లో ప్రజలు విస్పష్టమైన తీర్పు ఇవ్వబోతున్నారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అమలవు తున్నాయా అంటూ ప్రశ్నిస్తున్న కేసీఆర్‌కు ప్రజలు తగిన బుద్ది చెప్పబోతున్నారని అన్నారు. కాంగ్రెస్ పాలిత ప్రాంతాల్లో ఎక్కడా నియంతలు లేరని ముందు గుర్తించాలన్నారు. రాష్ట్రంలో కేసీఆర్‌ను ఓడించాలన్న కసితో ఎస్సటీ,ఎస్టీ బీసీలు ఉన్నారు. వారి ఓట్లను చీల్చి కేసీఆర్‌కు సహకరించే వ్యూహంలో భాగంగానే బీసీని సీఎం చేస్తామంటూ బీజేపీ ప్రకటించింది. రాష్ట్రంలో ఆ పార్టీకి 110 సీట్లలో డిపాజిట్లు కూడా రావు. అటువంటి పార్టీ బీసీని సీఎం చేస్తామని ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ధరణి వల్ల కాస్రా పహాణీల్లోని పేదలందరి పేర్లూ పోయి.. పాతకాలంలో నక్సలైట్ల ప్రభావంతో ఊరు వదిలి వెళ్లిపోయిన దొరలు కొత్తగా భూస్వాములుగా తయారయ్యారు. అందుకే ధరణి స్థానంలో భూమాత సాఫ్ట్‌వేర్‌ను తీసుకొస్తామని కాంగ్రెస్ ప్రకటించిందని అన్నారు. ధరణి పేరుతో భూ దోపిడీ జరిగింది. అందుకే ధరణిని రద్దు చేస్తామంటే కేసీఆర్‌కు ఎక్కడలేని ఆగ్రహం వస్తోందని అన్నారు. ధరణి లేకపోతే రైతుబంధు, రైతుబీమా, రుణాల రద్దు వంటివి ఉండవని అబద్ధాలు చెప్పి ప్రజల్ని నమ్మించాలని చూస్తున్నారని అన్నారు. ధరణి రాకముందు రైతుబంధు, రైతు బీమా, పంట రుణాల మాఫీ జరగలేదా అన్నది కెసిఆరే చెప్పాలన్నారు. ధరణి పేరుతో జరిగిన భూ దోపిడీపై సంపూర్ణ విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇకపోతే ఎస్సీ వర్గీకరణకు కేంద్రం తల్చుకుంటే 48 గంటల్లో ఆర్డినెన్సు ఇవ్వొచ్చు. వెంకయ్య నాయుడు కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు ఇదే హైదరాబాద్‌లో మందకృష్ణ ఏర్పాటు చేసిన సభకు వచ్చి వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని ప్రకటించారు. కానీ, ఇంతవరకు జరిగిందేమీ లేదు. మాదిగ సామాజిక వర్గం ఓట్లు గంపగుత్తగా కాంగ్రెస్‌కు పడకుండా ఈ ఎత్తుగడ వేస్తున్నారు తప్ప వారికి వర్గీకరణపై ఏమాత్రం చిత్తశుద్ధి లేదున్నారు. కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదంటూ కేసీఆర్ దుష్ప్రచరం చేయడం చూస్తుంటే వారిలో ఎంతగా భయం ఆవరించి ఉందో అర్థం చేసుకోవచ్చారు.

విద్యుత్ కొనుగోళ్లో ఉన్న అక్రమాలను మాత్రమే తాము అడ్డుకుంటామని, నిరంతర విద్యుత్‌ను కెసిఆర్ లాగా కాకుండా పక్కాగా అమలు చేస్తామన్నారు. కేసీఆర్ అవినీతిని ఆపితే ఏ సంక్షేమ పథకాన్నయినా అద్భుతంగా అమలు చేయవచ్చు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు అంచనాలను 200 శాతం పెంచారు. దీంట్లో 50 శాతం కేసీఆర్ కుటుంబం, కాంట్రాక్టర్ల చేతుల్లోకి వెళ్లింది. ఈ భారీ అవినీతిని ఆపితే, ఏకకాలంలో రూ.2 లక్షల రైతు రుణమాఫీ అమలు సాధ్యమేనని విశ్లేషించారు. ఇకపోతే కాంగ్రెస్ అధికారంలోకి రాగానే టీఎస్పీఎస్సీని ప్రక్షాళన చేస్తామని, యూపీఎస్సీ తరహాలో ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తామని నిరుద్యోగులకు హామీ ఇచ్చారు. కాంగ్రెస్



అధికారంలోకి రాగానే ఉద్యమకారుల కుటుంబాలను గుర్తించి ఆదుకుంటాం. దీనికోసమే ఒక కమిషన్‌ను ఏర్పాటు చేస్తామని రేవంత్ అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు నిరసన తెలిపే హక్కును రాజ్యాంగం ఇచ్చిందని, దాన్ని తాము గౌరవిస్తామని.. కేసీఆర్ పాలనలోలా తమ పాలనలో నిర్బంధాలు ఉండబోవన్నారు. తమ ఆరు గ్యారెంటీలు అసాధ్యమన్న కేసీఆర్.. వాటినే కొంత పెంచుతూ బీఆర్ఎస్ మేనిఫెస్టోలో పెట్టి తమ గ్యారెంటీలకు రాజముద్ర వేశారని చెప్పారు. కేసీఆర్ కుటుంబానికి తెలంగాణ అనేది బంగారు గుడ్డు పెట్టే బాతు మాత్రమేనని, ఇంతకాలం గుడ్డు తిని.. ఇప్పుడు బాతును తినాలని చూస్తున్నారని విమర్శించారు. అందుకే వారిని బహిష్కరించేందుకు తెలంగాణ సమాజం సిద్ధమైందని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

అధికారం కోల్పోతున్నామనే సీఎం కేసీఆర్ ఆలోచన లేకుండా విచక్షణా రహితంగా మాట్లాడుతున్నారని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మండిపడ్డారు. పదేళ్లుగా తెలంగాణ ప్రజలు కోరుకున్న స్వేచ్ఛ, సమానత్వం, సమాన అభివృద్ధి అందలేదని, అందుకే మరోసారి ఉద్యమించాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్పష్టం చేశారు. నిరంకుశ నిజాంకు పట్టిన గతే కల్వకుంట్ల కుటుంబానికి తెలంగాణ ప్రజలు రుచి చూపించబోతున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రజలకు ఇదే చివరి ఉద్యమం కావాలని, ప్రజలను బానిసల్లా చూస్తోన్న కేసీఆర్ ను గద్దె దించాలని పిలుపునిచ్చారు.

2 లక్షలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేస్తామని, యూపీఎస్సీ తరహాలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని, విద్య, వైద్యం, వ్యవసాయం రంగంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ స్కూళ్లను బలోపేతం చేస్తామని, మహిళలకు చేయూత అందిస్తామని వివరించారు. మార్పు రావాలంటే కాంగ్రెస్ కు ఓటేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్, బిఆర్ఎస్‌లను ప్రజలు నమ్మరు

### కవితకు తనను విమర్శించే అర్హత లేదు

### బిజెపి అధికారంలోకి రాబోతోంది: అర్వింద్

నిజామాబాద్,నవంబరు 20: నిజామాబాద్ లోక్‌సభ సెగ్మెంట్‌లో 7 స్థానాలు బిజెపి కైవసం చేసుకుంటుం దని ఎంపి ధర్మపురి అర్వింద్ ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్, కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మడం లేదన్నారు. కాంగ్రెస్ హేమా హేమీలకు ఈ ఎన్నికల్లో ఓటమి తప్పదన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో ఓడిపోయిన కవితకు మా గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. కవిత ఇక ఎక్కడ పోటీ చేసినా ఓటమి తప్పన్నారు. . బీఆర్ఎస్ పార్టీ ఓటమికి కేటీఆర్ కవితలే కారణం అవుతారని అన్నారు. డిసెంబర్ 3వ తేదీ తర్వాత కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు సగం మంది ఆ పార్టీలో ఉండరని అన్నారు. కవితపై ఈడీ విచారణ కొనసాగుతోంది. ఆధారాలు ఉన్నప్పటికీ బీఆర్ఎస్ పార్టీ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని కాపాడుతోం దన్నారు. కోరుట్లలో పద్మశాలి బంధుకు నా సంపూర్ణ మద్దతు ఉంటుంది. కోరుట్లలో 20 శాతం పైగా ఓట్ల మెజార్టీతో నేను గెలుస్తాను. కవిత నన్ను ఓడించడం కాదు.. వాళ్ల కార్యకర్తలే ఆమెను గత ఎన్నికల్లో ఓడించారని గుర్తు చేసుకోవాలన్నారు.. తెలంగాణలో బీజేపీ పార్టీకి స్పష్టమైన మెజార్టీ వస్తుందన్నారు. ఉత్తర తెలంగాణలో స్వీప్ చేస్తామని ఎంపీ అరవింద్ తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఆరు హామీలు ఇచ్చిందని, ఆ పార్టీ అధికారంలోకి వస్తే ఆరుగురు ముఖ్యమంత్రులు ఉంటారని ఎంపీ విమర్శించారు. కాంగ్రెస్ కర్ణాటకలో ఇచ్చిన 5 హామీలనే నెరవేర్చలేకపోతోందన్నారు. కాంగ్రెస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌లోకి వెళ్లకుండా ఉంటారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసినా వృథా అని అన్నారు.

తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఈ పనులు సరిగ్గా చేశామని కేసీఆర్ చెప్పగలరా? అని అర్వింద్ నిలదీశారు. రాష్ట్రంలో ఫలానా పనులు చేశామని చెప్పడానికి కేసీఆర్ వద్ద ఏమీ లేదన్నారు. అందుకే బీజేపీపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ పని అయిపోయిందని విమర్శించారు. బీజేపీకి ప్రజల నుంచి వస్తోన్న ఆదరణ చూసి కేసీఆర్‌కు భయం



పట్టుకుందన్నారు. కెసిఆర్, ఆయన కుటుంబం వల్లే తెలంగాణ రాలేదని, ప్రజలందరి పోరాటం వల్లే వచ్చిందన్నారు. మెడికల్ కాలేజీల కోసం సీఎం కేసీఆర్ అప్లై కూడా చేయలేదని, దేశానికి 157 కాలేజీలు ఇచ్చిన ప్రధాని మోదీ, తెలంగాణకు ఒక్కటి కూడా ఎందుకివ్వలేదని కరీంనగర్ సభలో అడగడం సిగ్గు చేటని అన్నారు. మెడికల్ కాలేజీల కోసం కేంద్రానికి దరఖాస్తు కూడా పంపించని కేసీఆర్ వాటి గురించి మాట్లాడడానికి కూడా అర్హత లేదన్నారు.

# కామారెడ్డిలో పాగాకు కెసిఆర్ మాస్టర్ ప్లాన్

- నమ్మితే రైతులు నట్టేట మునగడం ఖాయం
- కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే ప్రజలకు సేఫ్
- మాజీమంత్రి షబ్బీర్ అలీ హెచ్చరిక

కామారెడ్డి,నవంబరు 20 కామారెడ్డి మాస్టర్ ప్లాన్‌తో ఇక్కడి రైతులను మోసం చేయాలని చూశారని, కానీ రైతులు తిరగబడడంతో తాత్కాలికంగా కెసిఆర్ తన నిర్ణయాన్ని మానుకున్నారని రైతులు గుర్తించాలని కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి షబ్బీర్ అలీ అన్నారు. కెసిఆర్‌ను కామారెడ్డిలో అడుగు పెట్టనిస్తే ఉన్న భూములను కూడా గుంజుకుంటారని అన్నారు. మల్లన్న సాగర్, రంగనాయక్ సాగర్,కొండపోచ్చ సాగర్‌ల నిర్మాణంతో అక్కడి రైతులను రోడ్డున పడేశారని అన్నారు. భూముల ధరలు పెరిగితే వారికి ఐదారు లక్షలే ఇచ్చి వారిని రోడ్డున ఎందుకు పడేశారని అన్నారు. దమ్ముంటే భూములు కోల్పోయని రైతులకు తమ ఫామ్‌హౌజ్ భూములను ఇవ్వగలరా అని షబ్బీర్ సవాల్ చేశారు. కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో షబ్బీర్ మాట్లాడుతూ... కామారెడ్డి నుంచి సీఎం అభ్యర్థి అయిన రేవంత్ రెడ్డి బరిలో ఉన్నారని... తనకోసం కష్టపడే దాంట్లో రెట్టింపు స్థాయిలో కష్టపడి రేవంత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రేవంత్ రెడ్డిని కామారెడ్డి ఎమ్మెల్యేగా గెలిపించి సీఎం కేసీఆర్‌ను ఇక్కడి నుంచి తరిమి కొట్టాలన్నారు. కామారెడ్డిలో ఉన్న భూములను లాక్కునేందుకే కేసీఆర్ ఇక్కడికి వస్తున్నారని విరుచుకుపడ్డారు. కామారెడ్డి నియోజకవర్గ ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని షబ్బీర్ అలీ కోరారు. మరోవైపు నిజామాబాద్ అర్బన్ నుంచి షబ్బీర్ పోటీకి దిగడంతో కాంగ్రెస్ నేతలు ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా షబ్బీర్ మాట్లాడుతూ.. కామారెడ్డి యోజకవర్గాన్ని వదలి రావడం బాధగా ఉన్నా.. నిజామాబాద్ ప్రజల ప్రేమ ఆ బాధను మరిచిపోయేలా చేస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తేనే ప్రజాప్రభుత్వం వస్తుందని పేర్కొన్నారు. నిజామాబాద్ ప్రజలు కాంగ్రెస్ గెలుపులో భాగం కావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.




# సెబీ వద్ద వేల కోట్ల సహారా గ్రూప్ డిపాజిట్లపై కేంద్రం కీలక నిర్ణయం!




కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న రాయ్(75) మంగళవారం ముంబయిలో మృతి చెందిన సంగతి తెలిసిందే. ఆయన మరణం తర్వాత సహారా కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది.సహారా -సెబీ అకౌంట్స్‌లో ఉన్న అన్‌క్లయిమ్డ్ నిధుల మొత్తాన్ని ప్రభుత్వ అకౌంట్‌కుటాన్స్‌ఫర్ చేయాలనే అంశంపై కేంద్రం ఆలోచిస్తున్నట్లు తెలుస్తోందిది ఎకనామిక్ టైమ్స్ నివేదిక ప్రకారం.. 11ఏళ్ల క్రితం సహారా గ్రూప్ సామాన్యుల నుంచి సేకరించిన రూ.25 వేల కోట్లకు పైగా డిపాజిట్లను సెబీకి అందించింది. అందులో తమ డబ్బులున్నాయని, అందుకు సహారా ఇచ్చిన రిసిప్ట్‌లను సెబీకి (ప్రత్యేక వెబ్ పోర్టల్‌లో) అప్లయ్ చేసుకుంటే.. వాటిని పరిశీలించిన సెబీ కేవలం రూ.138.07కోట్లని తిరిగి వెనక్కి ఇచ్చింది.సెబీ నుంచి కేంద్ర బ్యాంక్ అకౌంట్‌కు

ఇప్పుడు సెబీ వద్ద ఆ మిగిలిన మొత్తాన్ని పెట్టుబడిదారులకు రీఫండ్ చేయడానికి కేంద్ర ప్రభుత్వ బ్యాంక్ అకౌంట్ కన్సాలిడేటెడ్ ఫండ్ ఆఫ్ ఇండియాకు మార్చేందుకు కేంద్రం అన్వేషిస్తుందని ఈ అంశంపై సంబంధం ఉన్న ఓ అధికారి పేర్కొన్నారు.అన్‌క్లయిమ్డ్ డిపాజిట్లన్నీ ప్రజా సంక్షేమానికే

అయితే, సెబీ అకౌంట్ నుంచి ప్రభుత్వ అకౌంట్‌కు నిధులు ట్రాన్స్‌ఫర్ చేసిన అనంతరం కేంద్రం నిజమైన డిపాజిటర్లను గుర్తించి, వారికి తిరిగి డబ్బులు చెల్లించనుంది. మిగిలిన అన్ క్లయిమ్డ్ డిపాజిట్లను ప్రజా సంక్షేమం కోసం కేంద్రం వినియోగించాలని భావిస్తున్నట్లు వెలుగులోకి వచ్చిన నివేదిక హైలెట్ చేసింది.

వేల కోట్ల డిపాజిట్లు సహారా నుంచి సెబీకి సెబీ ఈ ఏడాది మార్చి 31 నాటికి 17,526 దరఖాస్తులకు గాను 48,326 ఖాతాల్లో రూ.138 కోట్లు జమ చేసింది. సహారా గ్రూప్ నుండి రికవరీ చేసి.. ఆయా ప్రభుత్వరంగ బ్యాంకుల్లో జమ చేసిన మొత్తం రూ.25,163 కోట్లుగా ఉంది.

ప్రత్యేక పోర్టల్

నిజమైన డిపాజిటర్ల చట్టబద్ధమైన బకాయిలకు సంబంధించి రూ.5,000 కోట్లు సెంట్రల్ రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్‌కు బదిలీ చేసింది. ఈ మొత్తాన్ని రానున్న 9 నెలల్లో 10 కోట్ల మంది మదుపరులకు తిరిగి చెల్లిస్తామని కేంద్రం అప్పట్లో తెలిపింది. ఇందులో భాగంగా హోం మంత్రి అమిత్ షా ఈ ఏడాది జులై నెలలో పోర్టల్‌ను ప్రారంభించారు. సహారా గ్రూప్‌నకు చెందిన కోపరేటివ్ సొసైటీలు అయిన సహారా క్రెడిట్ కోపరేటివ్ సొసైటీ లిమిటెడ్, సహరాయణ్ యూనివర్సల్ మల్టీపర్పస్ కోపరేటివ్ సొసైటీ లిమిటెడ్, హమారా ఇండియా క్రెడిట్ కోపరేటివ్ సొసైటీ లిమిటెడ్, స్టార్స్ మల్టీపర్పస్ కోపరేటివ్ సొసైటీలకు చెందిన మదుపరులకు ఈ మొత్తాలు చెల్లిస్తున్నాయి.

# సొంత కంపెనీల్లోనే ఉద్యోగాలు కోల్పోయిన సీఈవోలు

## స్టీవ్ జాబ్స్ నుంచి శామ్ ఆల్ట్‌మాన్ వరకు..

ఇటీవల ఓపెన్‌ఏఐ కంపెనీ తన సీఈఓ 'శామ్ ఆల్ట్‌మన్'ను పదవి నుంచి తొలగిస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ వార్త టెక్ ప్రపంచంలో పెద్ద చర్చలకు దారి తీసింది.

సీఈఓ జాబ్ కూడా గ్యారెంటీ కాదని కొందరు నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా కామెంట్స్ చేస్తున్నారు.

2022లో 969 మంది సీఈఓలు తమ ఉద్యోగాలకు రాజీనామా చేయగా.. ఈ ఏడాది మొదటి తొమ్మిది ఈ సంఖ్య 1425 కు చేరింది. వరల్డ్ ఆఫ్ స్టాటిస్టిక్స్ (%జెశీతీశ్రీస శీట రొఫఅరఅఎం%) ప్రకారం, తాము నెలకొల్పిన సంస్థల నుంచి తమ సీఈఓ పదవులు కోల్పోయిన వారు ఎవరనేది ఈ కథనంలో తెలుసుకుందాం.



**స్టీవ్ జాబ్స్**

యాపిల్ కంపెనీ కో ఫౌండర్, సీఈఓ స్టీవ్ జాబ్స్ ఒకప్పుడు ఆ కంపెనీలోనే తన సీఈఓ జాబ్ కోల్పోయిన సంగతి బహుశా చాలామందికి తెలియకపోవచ్చు. సంస్థ ప్రారంభమైనప్పుడు అతని వయసు 21 సంవత్సరాలు మాత్రమే, అయితే ఆ కంపెనీ స్థాపించిన సుమారు 9 సంవత్సరాలకు కంపెనీ బోర్డు సీఈఓగా తొలగించి, ఆ స్థానంలో జాన్ స్కల్లేను నియమించింది. ఆ తరువాత 1997లో స్టీవ్ జాబ్స్ సీఈఓగా బాధ్యతలు చేపట్టాడు. ఈయన 2011లో అనారోగ్య కారణాల వల్ల కన్నుమూశాడు. ప్రస్తుతం ఈ స్థానంలో 'టిమ్ కుక్' ఉన్నారు.

**అంకితి బోస్**

జిలింగో కో-ఫౌండర్, సీఈఓ అంకితి బోస్ కొన్ని ఆర్థిక అవకతవకల దర్యాప్తు కారణంగా 2022లో సీఈఓగా తొలగించారు. బోర్డు ఆమోదం లేకుండానే.. ఆమె జీతం దాదాపు 10 రెట్లు పెరగటం కారణంగా సీఈఓగా తొలగించినట్లు తెలుస్తోంది. అప్పట్లో ఈ వార్త టెక్ ప్రపంచంలో పెద్ద సంచలనంగా మారింది.

**పరాగ్ అగర్వాల్**

%ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ఎక్స్ (ట్విటర్) సంస్థను కొనుగోలు చేసిన తరువాత కంపెనీలో చాలామంది సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లను తొలగించారు. 2021లో సీఈఓగా ఎంపికైన పరాగ్ అగర్వాల్ ఆ సమయంలో కంపెనీని విడిచిపెట్టిన మొదటి వ్యక్తి. విధుల నుంచి తొలగించినందుకు నష్టపరిహారంగా పరాగ్ అగర్వాల్ దాదాపు 40 మిలియన్ల డాలర్ల భారీ మొత్తాన్ని అందుకున్నట్లు సమాచారం.

**ఫణీష్ మూర్తి**

%ప్రముఖ ఐటీ సంస్థ 'ఐగేట్'ప్రెసిడెంట్, సీఈఓ ఫణీష్ మూర్తికి తన సహోద్యోగితో సంబంధం ఉందనే కారణంగా తన ఉద్యోగాన్ని కోల్పోయాడు. అరాసెలి రోయిజ్ అనే ఉద్యోగి లైంగిక వేధింపుల దావా వేసినప్పుడు విచారణంలో దోషిగా తేలడం వల్ల ఈయన సీఈఓగా తొలగించారు. ఈయన ఇన్ఫోసిస్‌లో ఉన్నప్పుడు కూడా ఇలాంటి ఆరోపణలే ఎదుర్కొన్నట్లు సమాచారం.

# ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ గా కోహ్లీ..

## ఎవరెవరికి ఏ అవార్డులు వచ్చాయంటే..?

భారత్ వేదికగా జరిగిన వన్డే ప్రపంచకప్ 2023 టోర్నీ ముగిసింది. కోట్లాది మంది హృదయాలు ముక్కలయ్యాయి. టోర్నీ ఆసాంతం వరుస విజయాలతో రాణించిన టీమ్ఇండియా ఆఖరి మెట్టుపై బోల్తా పడింది.

ఫైనల్ మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో విజయం సాధించిన ఆస్ట్రేలియా ఆరోసారి ప్రపంచకప్‌ను ముద్దాడింది. ఫైనల్ మ్యాచ్‌లో ఓటమి తప్పిస్తే మిగిలిన అన్ని మ్యాచుల్లో టీమ్ఇండియా ఆటగాళ్లు అసాధారణంగా పోరాడారు. కాగా.. ఇప్పుడు అందరి దృష్టి ఒక్కదానిపైనే ఉంది. ఈ టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడు ఎవరు..? అత్యధిక వికెట్లు తీసింది ఎవరు..? అన్నది ఇప్పుడు చూద్దాం..

**విరాట్ కోహ్లీ..**

పరుగుల యంత్రం, రికార్డుల రారాజు విరాట్ కోహ్లీ ఈ ప్రపంచకప్‌లో అద్భుతంగా రాణించాడు. టోర్నీ ఆసాంతం నిలకడగా రాణించాడు. 11 మ్యాచుల్లో 765 పరుగులు చేశాడు. ఓ ప్రపంచకప్ ఎడిషన్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా చరిత్ర పుటల్లోకి ఎక్కాడు. ఈ క్రమంలో వన్డే ప్రపంచకప్ 2023లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ గా నిలిచాడు. ఈ మెగాటోర్నీలో కోహ్లీ మూడు సెంచరీలు, ఆరు అర్ధశతకాలు బాదాడు.





సెమీ ఫైనల్‌లో సెంచరీ చేసిన కోహ్లీ, ఫైనల్ మ్యాచులోనూ 54 పరుగులతో రాణించాడు. ఫైనల్ మ్యాచ్ అనంతరం ప్రజెంటేషన్ కార్యక్రమంలో భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) అధ్యక్షుడు రోజర్ బిన్నీ చేతుల మీదుగా ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డును అందుకున్నాడు.

%=శీష్ట్రఙ్ ాష్టుతీఝ% : చేయాల్సిందంతా చేశాం..



ఇలా జరిగి ఉండాల్సింది కాదు.. మరో 20-30 పరుగులు చేసుంటే..!

విరాట్ కోహ్లీ 765 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, ఆ తరువాత వరుసగా భారత కెప్టెన్ రోహిత్ శర్మ (597 పరుగులు) దక్షిణాఫ్రికా ఆటగాడు క్వింటన్ డికాక్ (594 పరుగులు), న్యూజిలాండ్ ఆటగాడు రచిన్ రవీంద్ర (578 పరుగులు) ఉన్నారు.



# గెలుపోటములు సహజం..

## అదొక్కటే విషాదం! కోహ్లి, రోహిత్‌ను ఓదార్చిన సచిన్

ఒక్క అడుగు.. ఇంకొక్క అడుగు అంటూ ఊరించిన విజయం ఈసారి కూడా అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. పుష్కరకాలం తర్వాత సొంతగడ్డపై వన్డే ప్రపంచకప్ ట్రోఫీని గెలవాలన్న టీమిండియా కల ఆస్ట్రేలియా కారణంగా చెదిరిపోయింది.

ఐసీసీ టోర్నీల్లో తమకు తామే సాటి అన్న విషయాన్ని మరోసారి నిరూపించిన కంగారు జట్టు రికార్డు స్థాయిలో ఆరోసారి విజేతగా నిలవగా.. మూడోసారి కప్‌ను ముద్దాడాలని భావించిన భారత జట్టుకు నిరాశ ఎదురైంది.త్యధిక పరుగుల వీరుడుగా విరాట్ కోహ్లి.. అత్యధిక వికెట్లు పడగొట్టిన ధీరుడిగా మహ్మద్ షమీ.. కెప్టెన్‌గానే కాకుండా బ్యాటర్‌గానూ రాణించిన రోహిత్ శర్మ.. మిడిలార్డర్‌లో స్థాయికి తగ్గట్లు ఆడిన శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్.. తమ పని తాము చేసుకుపోతూ విజయాల్లో తమ వంతు పాత్ర పోషించిన బౌలింగ్ దళం.. జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్..చిన్నపిల్లాడిలా ఏడ్చేసిన సిరాజ్ఒక మ్యాచ్‌లో ఒకరు హీరోగా నిలిస్తే.. మరో మ్యాచ్‌లో ఇంకొకరు.. అంతా కలిసి సమష్టిగా రాణించి లీగ్ దశతో పాటు సెమీ ఫైనల్లోనూ జట్టును అజేయంగా నిలిపారు. ఉవ్వెత్తున ఎగిసే కెరటాల్లా టాప్‌గేర్‌లో ఫైనల్‌కు దూసుకెళ్లారు. కానీ.. తుదిమెట్టుపై ఊహించని ఫలితంతో డీలా పడ్డారు.ఇప్పుడు కాక.. ఇంకెప్పుడు.. దిగాలుగా రోహిత్, కోహ్లి

అహ్మదాబాద్‌లో లక్ష మందికి పైగా అభిమానుల సమక్షంలో ఆస్ట్రేలియా చేతిలో ఎదురైన ఓటమిని జీర్ణించుకోలేక సిరాజ్ చిన్నపిల్లాడిలా ఏడిస్తే..

రోహిత్, కోహ్లి సైతం దిగాలుగా తలలు దించుకున్నారు.

ఇంతదాకా వచ్చి.. ఇప్పుడు కాక ఇంకెప్పుడు అన్న పరిస్థితిలో దాదాపుగా తమ ఫైనల్ వన్డే వరల్డ్‌కప్ ఆడిన ఈ దిగ్గజ బ్యాటర్ల మనసులో దాగిన ఆవేదన వారి ముఖాల్లో స్పష్టంగా కనిపించింది. దీంతో అశేష అభిమానులతో పాటు భారత మాజీ క్రికెటర్ల హృదయాలు కూడా ముక్కలయ్యాయి.

# నిరాశలో టీమిండియా!

## ఫైనల్లో బెస్ట్ ఫీల్డర్ మెడల్ అతడికే.. వీడియో వైరల్

వన్డే వరల్డ్‌కప్-2023 ఫైనల్లో అనూహ్య ఓటమితో టీమిండియాకు నిరాశే మిగిలింది. సొంతగడ్డపై కప్ గెలవాలన్న పట్టుదలతో ఆది నుంచి అద్భుతంగా ఆడినా.. అసలు పోరులో పరాజయమే ఎదురైంది. దీంతో పుష్కరకాలం తర్వాత మరోసారి వన్డే ప్రపంచకప్‌ను అందుకోవాలన్న కల కలగానే మిగిలిపోయింది.అహ్మదాబాద్‌లో ఆస్ట్రేలియా చేతిలో ఓటమి తర్వాత అభిమానులతో పాటు ఆటగాళ్ల గుండెలు ముక్కలయ్యాయి. కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి సహా ఇతర ఆటగాళ్లంతా తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు.తుదిమెట్టుపై బోల్తా పడిన తీరును జీర్ణించుకోలేక ముంచుకొస్తున్న దుఃఖాన్ని దిగమింగుకుని డ్రెస్సింగ్‌రూంకు వెళ్లిపోయారు. నిరాశతో అలా కూర్చుండిపోయారు. అయితే, ఫీల్డింగ్ కోచ్ టి.దిలీప్ ఆ గంభీర వాతావరణాన్ని తేలికపరిచే ప్రయత్నం చేశాడు.

ప్రపంచకప్-2023 సందర్భంగా ప్రవేశపెట్టిన సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఆఖరి మ్యాచ్‌లోనూ బెస్ట్ ఫీల్డర్ మెడల్‌ను అందజేశాడు.



అహ్మదాబాద్‌లో ఆసీస్‌తో ఆదివారం నాటి ఫైనల్లో ఈ అవార్డు అత్యధిక పరుగుల వీరుడు విరాట్ కోహ్లికి లభించింది.అయితే, ప్రతిసారి వినూత్న పద్ధతిలో విజేతను ప్రకటించే దిలీప్ ఈసారి మాత్రం సాదాసీదాగా కోహ్లి పేరును ప్రకటించాడు. ఓటమి బాధలో ఉన్న ఆటగాళ్లంతా అలా నిరాశగా కూర్చుండిపోగా దిలీప్ స్ఫూర్తిదాయక ప్రసంగంతో వారిలో ఉత్సాహం నింపేందుకు ప్రయత్నించాడు.'ఇది కష్టసమయం. మనందరికీ బాధాకరమైన రోజు. అయితే, మనలో ఎలాంటి ప్రయత్నలోపం లేదు. ప్రతి ఒక్కరం గెలుపు కోసం శ్రమించాం. కానీ ఫలితం మనకు అనుకూలంగా రాలేదు.

# మమ్ముటి మా వర్క్‌ను ఫుల్ ఎంజాయ్ చేశారు - జ్యోతిక

ఏడు పదుల వయస్సు దాటినా ఆ ఛాయలేవీ కనిపించకుండా మెయింటైన్ చేసే వ్యక్తుల్లో టాప్‌లో ఉంటాడు మలయాళ స్టార్ హీరో మమ్ముట్టి. ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్న మమ్ముట్టి నటిస్తోన్న ప్రాజెక్టుల్లో ఒకటి . మలయాళ లాంగ్వేజ్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ముంబై భామ జ్యోతిక ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఏవనీ ఃజీఎఎ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీ నవంబర్ 23న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మమ్ముట్టి అండ్ జ్యోతిక టీం ప్రెస్ మీట్ ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా జ్యోతిక మాట్లాడుతూ.. మమ్ముట్టి హోంబ్యానర్‌లో పనిచేయడం చాలా సంతోషంగా ఉంది. ఇటీవలే ఐజీనినిబీతీ ౫నబీజీట సినిమా చూశా. ఆయన సినిమాలు చేసే విధానం అద్భుతంగా ఉంటుంది. మమ్ముట్టి ప్రయోగాలు చేసేందుకు ఎప్పుడూ రెడీగా ఉంటారు. విభిన్న సినిమాలు చేస్తుంటారు. మమ్ముట్టి సార్ తన పనిని చాలా ఎంజాయ్ చేస్తారని, ఆయనతో పనిచేయడం గౌరవంగా ఉందని చెప్పుకొచ్చింది జ్యోతిక. మమ్ముట్టి ఈ ఏడాది పాన్ ఇండియా ప్రాజెక్ట్ ఏజెంట్ తో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పాడు. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఊహించని డిజాస్టర్ టాక్ తెచ్చుకుంది. మమ్ముట్టి హారర్ థ్రిల్లర్ జోనర్‌లో రాహుల్ శశీంద్రన్ డైరెక్షన్‌లో భ్రమయుగం చిత్రంలో నటిస్తున్నాడు. మరోవైపు గేమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న బజూక (ఃజీళినీనీఎజీ)లో కూడా నటిస్తున్నాడు. డీనో డెన్నిస్ కథనందిస్తూ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం షూటింగ్ దశలో ఉంది.







# నాని అంటే చాలా ఇష్టం


ఫుల్ మూన్ మీడియా ప్రొడక్షన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం-1గా రూపొందిన చిత్రం సౌండ్ పార్టీ. వీజే సన్నీ, హ్రితిక శ్రీనివాస్ జంటగా నటించారు. జయ శంకర్ సమర్పణలో సంజయ్ శేరి దర్శకత్వం వహించారు. రవి పొలిశెట్టి, మహేంద్ర గజేంద్ర, శ్రీశ్యామ్ గజేంద్ర నిర్మాతలు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, సాంగ్స్ అంచనాలు పెంచిన ఈ చిత్రం వరల్డ్ వైడ్ గా ఈనెల 24న థియేటర్లలో విడుదలవుతోంది. ఈ సందర్భంగా చిత్ర హీరోయిన్ హ్రితిక శ్రీనివాస్ మీడియాతో ముచ్చటించారు. సీనియర్ నటి ఆమని మా అత్త అవటంతో చిన్నప్పుడు నుంచి సినిమాలపై ఆసక్తి ఉండేదని, చైల్డ్ ఆర్టిస్ట్ గా కొన్ని సినిమాల్లో కూడా నటించానని, అల్లంత దూరాన సినిమా తర్వాత హీరోయిన్ గా తెలుగులో నాకు ఇది రెండో చిత్రమని ఇందులో నేను సిరి అనే ఇంపార్టెంట్ పాత్రలో నటించానని తెలిపింది. సంజయ్ గారు కథ చెప్పినప్పుడు ఎక్సైటింగ్ గా అనిపించిందని, కామెడీతో పాటు కంటెంట్ కూడా ఉంది. ప్రేక్షకులు కచ్చితంగా ఎంటర్టైన్ అవుతారని నమ్మకం ఉందని చెప్పుకొచ్చింది. క్రికెట్ లో ధోనీ లాస్ట్ లో వచ్చి ఎలా సిక్స్ లు కొడతారో అలా ఈ సినిమాలో నా పాత్ర ఉంటుందని డైరెక్టర్ అంటుంటారని, సినిమా క్లైమాక్స్ లో ఎవరూ ఊహించని ట్విస్ట్ ఇస్తానని, సీరియస్ క్యారెక్టర్ అయినా సిచువేషన్ మాత్రం చాలా కామెడీగా ఉంటుంది. నా రియల్ లైఫ్ కి రిలేటబుల్ గా ఈ పాత్ర ఉంటుందని తెలిపింది. అమాయకులైన తండ్రి కొడుకులు ఈజీ మనీ కోసం ఎలాంటి పనులు చేస్తారనేది ఈ సినిమా మెయిన్ కాన్సెప్ట్ కాగా ఈ పాయింట్ నే దర్శకుడు చాలా ఫన్నీగా చూపించారని. ఇందులో బిట్ కాయిన్ చాలా ఇంపార్టెంట్ రోల్ ప్లే చేస్తుందని తెలిపింది. సన్నీకి టెలివిజన్ లో చాలా ఎక్స్పీరియన్స్ ఉంది.

# ఇండియాకు ప్రియాంక చోప్రా గుడ్‌బై?





బాలీవుడ్ సుందరి, మిస్ వరల్డ్ 2000, పద్మశ్రీ ప్రియాంకా చోప్రా గుడ్‌బై చెబుతుందా అంటే అవుననే వార్తలు బాగా వినిపిస్తున్నాయి. 2002లో తమిళ చిత్రంతో సినిమాల్లో అడుగుపెట్టిన ఆ అమ్మడు ఇక ఆ తర్వాత బాలీవుడ్‌లో అడుగుపెట్టి 2017 వరకు అగ్ర కథానాయికగా రాణించింది. 2017లో బే వాచ్ సినిమాతో హాలీవుడ్‌లో అడుగుపెట్టిన ఈ అమ్మడు ఆ తర్వాత వరుసగా అక్కడి సినిమాలు, వెబ్ సిరీస్‌లు చేస్తు చేతి నిండా ఆఫర్లతో దూసుకుపోతున్నది. ఈ క్రమంలో 2018లో హాలీవుడ్ నటుడు, సింగర్ తనకన్నా చిన్నవాడైనా నిక్ జోనాస్‌ను వివాహం చేసుకున్న ఆమె అక్కడే స్థిరపడింది. ఇక అప్పటినుంచి బాలీవుడ్‌లో అడపాదడపా సినిమాలు చేస్తూ వస్తున్నది. 2021లో వచ్చిన వైట్ టైగర్ అనే సినిమాలో చివరగా కనిపించిన ఈ అమ్మడు పెళ్లి తర్వాత ఐదేండ్లలో చేసింది రెండు హిందీ సినిమాలే కావడం గమనార్హం. పూర్తిగా ఇంగ్లీష్ సినిమాలపైనే దృష్టి పెట్టిన ప్రియాంక ముంబైలోని దీంతో ముంబైలోని తన కలల సౌధమైన తన ఇంటిని అమ్ముకోవడమే కాక తన రెండు ప్రాపర్టీలను అమ్మేసినట్లు తెలుస్తోంది. అంధేరిలోని అపార్ట్‌మెంట్ తొమ్మిదో ఫ్లోర్‌ను దాదాపు రూ.6 కోట్లకు అమ్మగా 36 లక్షల స్టాంప్ డ్యూటీ చెల్లించినట్లు వార్తలు వచ్చాయి. , దీంతో పాటు మరో రెండు ఖాళఈ స్థలాలను కూడా అమ్మేశారని, ఈ వ్యవహారాలన్నింటినీ ప్రియాంక తల్లి మధు చోప్రా చూసుకున్నట్లు సమాచారం. దీంతో హిందీ ఇండస్ట్రీ వదిలి వెళుతున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతున్నది. తాజాగా ప్రియాంక హాలీవుడ్ స్టార్ నటుడు ఇద్రీస్ ఎల్బాతో కలిసి ఎడ్స్ ఆఫ్ స్టేట్ అనే యాక్షన్, కామెడీ చిత్రం చేస్తున్నది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ప్రియాంక నెట్ వర్త్ రూ. 650 కోట్ల వరకు ఉంది.



# 24న ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఆదికేశవ

పంజా వైష్ణవ్ తేజ్ సినిమా 'ఆదికేశవ' ఈ నెల 24న విడుదలకి సిద్ధం అవుతోంది. శ్రీకాంత్ రెడ్డి దర్శకత్వం వహించి, శ్రీలీల కథానాయికగా చేసిన ఈ సినిమా షూటింగ్ సమయంలో వైష్ణవ్ తేజ్ ఆహారం విషయంలో ఆసక్తికరం అంశం బయటపెట్టాడు. వైష్ణవ్ తేజ్ లంచ్ లో ఏమి తింటాడో తెలిస్తే షాకవుతారు. పంజా వైష్ణవ్ తేజ్ ఈ నెల 24న విడుదలకి సర్వం సిద్ధం అయింది. శ్రీకాంత్ రెడ్డి మొదటి సారిగా ఈ సినిమా తో దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. శ్రీలీల కథానాయిక, మలయాళం నటుడు జోజు జార్జి ఇందులో విలన్ గా కనపడనున్నాడు. ఈ సినిమాతో వైష్ణవ్ తేజ్ ని ఒక మాస్ నటుడిగా కూడా చూడొచ్చు. ఈ సినిమా ఇంతకు ముందే విడుదల కావలసి వుంది, కానీ ప్రపంచ క్రికెట్ కప్ 23 నిన్న ఆదివారం వరకు ఉండటంతో ఈనెల 24న విడుదల చేస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ సమయంలో కొన్ని ఆసక్తికరం అంశాలు చోటు చేసుకున్నాయి. వైష్ణవ్ తేజ్ షూటింగ్ జరిగే సమయంలో రోజూ మధ్యాహ్నం లంచ్ ఏమి తినేవాడో తెలిస్తే మీరు షాకువతారు. అతను బెండకాయ వేపుడు చేయించుకొని తెమ్మని అదే తినేవాడట. ఎందుకు అలా అంటే, 'బెండకాయ వేపుడు అంటే నాకిష్టం, అందుకని అది తినేవాడిని' అని చెపుతున్నాడు వైష్ణవ్ తేజ్. అయితే ఇదేదో ఒకరోజు, రెండు రోజులు కాదు, రోజూ బెండకాయ వేపుడు తినేవాడు వైష్ణవ్. లంచ్ సమయం వచ్చింది అంటే, షూటింగ్ లో ప్రత్యేకంగా బెండకాయ వేపుడు వైష్ణవ్ కి చేసేవారు. అయితే దానికి ఏమంత కష్టపడనవసరం లేదు. షూటింగ్ లో ఎలాగు వంట చేస్తారు, అప్పుడే ఈ బెండకాయ వేపుడు కూడాను. అది కూడా చాలా సులువుగా వండే కూర, అందుకని దీనికి ఎక్కువ సమయం అవసరం లేదు, అలాగే ఎక్కువ కష్టపడనవసరం లేదు కూడాను.

# అడవి శేషు పక్కన ఆ హీరోయినే

క్షణం, గూఢఛారి, ఎవరు, మేజర్ వంటి థ్రిల్లర్ సినిమాలతో హీరోగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు టాలీవుడ్ యాక్టర్ అడివిశేష్. ఇక గత ఏడాది శైలేష్ కొలను దర్శకత్వంలో వచ్చిన హిట్.. ది సెకండ్ కేస్ అనే సినిమాతో మంచి విజయం అందుకున్నాడు. ఇక ఈ సినిమా ఇచ్చిన సక్సెస్‌తో అడివిశేష్ ప్రస్తుతం మరో సీక్వెల్‌తో బిజీగా కాబోతున్నాడు. అడివిశేష్ నటిస్తున్న తాజా చిత్రం 'జీ 2'. శేష్ హీరోగా శశి కిరణ్ టిక్కా తెరకెక్కించిన 'గూఢచారి' బాక్సాఫీసు వద్ద హిట్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. 2018లో విడుదలైన ఈ సినిమాకి కొనసాగింపుగా 'జీ2' చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాకు వినయ్ కుమార్ దర్శకత్వం వహించనున్నాడు. ప్రస్తుతం ప్రీ ప్రోడక్షన్ పనుల్లో బిజీగా ఉన్న చిత్రంబృందం ఈ మూవీ నుంచి బిగ్ అప్‌డేట్ ఇచ్చింది. ఈ బ్లాక్‌బస్టర్ సీక్వెల్‌లో అడివిశేష్‌కు జోడీగా బాలీవుడ్ స్టార్ నటి బనితా సంధు నటించనున్నట్లు మేకర్స్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించాడు. బనితా సంధు బాలీవుడ్ మూవీ అక్టోబర్ సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి తొలి సినిమాతోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది. తాజాగా 'జీ2' సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నది. ఇక ఈ సీక్వెల్‌ను పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్‌లపై టీవీ విశ్వప్రసాద్, అభిషేక్ అగర్వాల్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

